# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

03.03.2026 మంగళవారం Tuesday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 224 | పేజీలు : 12 Pages : 12 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana







# మోదీ దుర్మార్గాలపై యుద్ధం చేయాలి



## బయటపడుతున్న మోదీ దుర్మార్గ చర్యలు

**ఇరాన్ లాంటి దుస్థితి భారత్‌కు రాకూడదు**

**మోదీ తీరుతో ప్రమాదంలో దేశ పరిస్థితి**

**వికారాబాద్ కాంగ్రెస్ సమావేశంలో రాహుల్**

**శంషాబాద్‌లో రాహుల్‌కు స్వాగతం పలికిన రేవంత్**

**వికారాబాద్, మార్చి 2:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దుర్మార్గాలన్నీ బయటపడుతున్నాయని కాంగ్రెస్ అగ్రనేత, రాహుల్ గాంధీ తెలిపారు. మోదీ తప్పులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాహుల్ సూచించారు. అందుకు కార్యకర్తలు యుద్ధం చేయాలని పిలుపునిచ్చారు. వికారాబాద్‌లో పీఏసీ సభ్యులతో రాహుల్ గాంధీ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాహుల్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని సూచించారు. దేశంలో నెలకొన్న పరిస్థితులపై సమావేశంలో మాట్లాడిన రాహుల్ గాంధీ.. యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇరాన్ లాంటి పరిస్థితులు దేశానికి రాకుండా ఉండాలన్నారు. మోదీ ప్రభుత్వ చర్యల వల్ల ఇండియాలో యుద్ధం వచ్చే పరిస్థితులు వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇండో-అమెరికన్ ట్రేడ్ డీల్‌తో ప్రమాదం ఉందని చెప్పుకొచ్చారు.

మిగతా 2 లో

## రాహుల్‌ను ప్రధాని చేయడమే మన కర్తవ్యం

- అందుకోసం కలసికట్టుగా పనిచేద్దాం
- రాహుల్ ప్రధాని అయితేనే దేశానికి క్షేమం
- సీఎం రేవంత్



వివరాలు 2వ పేజీలో



మత్తు మందు ఇచ్చి

## విద్యార్థినిపై లైంగిక దాడి

నగ్న ఫొటోలు సోషల్ మీడియాలో పెడుతానని బెదిరింపు..!

దుబాయ్‌లో చిక్కుకున్న

## మంత్రి తుమ్మల



.. వివరాలు 2లో



2

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌పై


## వాదనలు

విచారణ నేటికి వాయిదా వేసిన హైకోర్టు

పశ్చిమాసియా ఉద్రిక్తతలపై

## ప్రధాని ఆరా


- అరబ్ దేశాల అధినేతలతో ఫోన్‌లో సంభాషణ
- భారతీయుల భద్రతపై కీలక చర్చలు
- ఢిల్లీలో భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ అత్యవసర భేటీ



4









# పశ్చిమాసియాలో ప్రళయ ఘోష

- ఖమేనీ మృతి ప్రతీకారంతో రగులుతున్న ఇరాన్
- ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలపై క్షిపణుల వర్షం
- ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కార్యాలయంపై బాలిస్టిక్ క్షిపణితో దాడి చేశామన్న ఇరాన్
- ఇరాన్ లో ఇప్పటివరకు 550 మంది మృతి
- ఆస్పత్రి, బాలికల పాఠశాలపై బాంబుల మోత
- కువైట్‌లో కూలిన అమెరికా ఎఫ్-15 ఫైటర్ జెట్
- తమ క్షిపణులే కూల్చాయని ఇరాన్ ప్రకటన
- సౌదీలో అరామ్‌కో చమురు శుద్ధి కేంద్రంపై డ్రోన్ దాడి
- నాపై హత్యాయత్నం చేసినందుకే ఖమేనీని మట్టుబెట్టాం.. యుద్ధం మరో 4-5 వారాలు ఉంటుందన్న ట్రంప్

## రగిలిపోతున్న మిడిల్ ఈస్ట్!

పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు సంయుక్తంగా ఇరాన్‌పై ప్రారంభించిన దాడులు, దానికి ప్రతికారం తీర్చుకునేందుకు ఇరాన్ చేస్తున్న ఎదు రుదాడులతో యావత్ మిడిల్ ఈస్ట్ అట్టుడుకుతోంది. యుద్ధం ప్రారంభమైన రోజే ఇరాన్ సుప్రీం లీడర్ అయ తుల్లా అలీ ఖమేనీ, ఇతర సీనియర్ కమాండర్లు మరణిం చడం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఖమేనీ మృతికి ప్రతీకారంగా ఇరాన్ ఇజ్రాయెల్‌తో పాటు, గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై విరుచుకుపడుతోంది. దాడులు, ప్రతిదాడులతో మూడు రోజులుగా పశ్చిమాసియా దద్దరిల్లుతోంది.

4



# దుబాయ్‌లో చిక్కుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## క్షేమంగానే ఉన్నట్లు సమాచారం అందచేత

**హైదరాబాద్, మార్చి 2:** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధ జరుగుతోంది. పశ్చిమ ఆసియా దేశాల్లోనెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా దుబాయితో పాటు గల్ఫ్ దేశాలు తమ గగన తలాన్ని మూసేశాయి. దీంతో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దుబాయ్‌లో చిక్కుకుపోయారు. గత ఐదు రోజుల క్రితం ఆయన దుబాయ్ వెళ్లారు. మంత్రి కుటుంబ సభ్యులలో ఒకరికి అకస్మాత్తుగా అనారోగ్యం కలగడంతో, మెరుగైన చికిత్స అందించడం కోసం ఆయన దుబాయ్ వెళ్లినట్లు సమాచారం. చికిత్స పూర్తయిన తర్వాత తిరిగి రావాలని భావిస్తున్న సమయంలో పశ్చిమ ఆసియాలో యుద్ధం తీవ్ర రూపం దాల్చింది. దీంతో ఆయన దుబాయ్‌లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడులు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఇరాన్, ఆదివారం అర్ధరాత్రి దుబాయ్ ఎయిర్ పోర్ట్ లోని టెర్మినల్ - 3 సమీపంలో క్షిపణి దాడులు జరినట్లు సమాచారం. భద్రతా కారణాలతో అక్కడ ప్రభుత్వం విమానా రాకపోకలు నిలిపివేశాయి. దీంతో మంత్రి తుమ్మల అక్కడే చిక్కుకుపోయారు. దుబాయ్ ఎయిర్‌పోర్ట్‌పై ఇరాన్ దాడుల నేపథ్యంలో అన్ని విమానాలను అక్కడ ప్రభుత్వం రద్దు చేయడంతో మంత్రి తుమ్మల దుబాయ్‌లోనే చిక్కుకుపోయారు. అయితే, తాను సురక్షితంగా ఉన్నానని, ఎయిర్ పోర్టు క్లియరెన్స్ ఇచ్చే వరకు ఇండియా తిరిగి రాలేని పరిస్థితి అని అన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని తుమ్మల తెలిపారు.

# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

## తెలంగాణ వారి కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**న్యూఢిల్లీ,మార్చి2:** మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ పౌరులకు సహాయం అందించేందుకు న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ చర్య తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. మధ్యప్రాచ్యం ప్రాంతంలో ఏర్పడుతున్న పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం సమగ్రంగా పర్యవేక్షిస్తోంది. తెలంగాణ భవన్‌లోని సీనియర్ అధికారులు.. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖతో పాటు సంబంధిత భారత రాయబార కార్యాలయాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పరిస్థితులను సమీక్షిస్తున్నారు. ఆయా దేశాల్లో నివసిస్తున్న, చిక్కుకున్న తెలంగాణ పౌరులు, వారి కుటుంబ సభ్యుల నుంచి వెల్లువెత్తుతున్న ఫిర్యాదుల దృష్ట్యా.. తెలంగాణ భవన్‌లో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది రాష్ట్ర ప్రభుత్వం. అవసరమైన సమన్వయం, సహాయం అందించేందుకు 24x7 కంట్రోల్ రూమ్ పనిచేస్తుంది. ప్రాంతాల్లో ఉన్న తెలంగాణ పౌరులు, తెలంగాణలో ఉన్న వారి కుటుంబ సభ్యులు ఏవైనా ఇబ్బందులు, ప్రయాణ అంతరాయాలు, అత్యవసర పరిస్థితులు ఎదురైతే ఈ కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చు. మధ్యప్రాచ్యం పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సహాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉందని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది.

# జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌పై వాదనలు

## విచారణ నేటికి వాయిదా వేసిన హైకోర్టు




**హైదరాబాద్, మార్చి 2:** జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌పై తెలంగాణ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలకు సంబంధించి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ రిపోర్ట్ ను రద్దు చేయాలంటూ హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. కేసీఆర్, హరీశ్ రావు, ఎస్కే జోషి, ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ దాఖలు చేసిన ఈ పిటిషన్లపై ఇవాళ ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున ప్రముఖ న్యాయవాది అభిషేక్ సింఘ్వి, జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తరఫున నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు.పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌పై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కేసీఆర్ తరుపున లాయర్లు వాదనలు వినిపించారు. సాక్షులు ఎవరైనా పిటిషనర్ కు వ్యతిరేకంగా స్టేట్మెంట్ ఇస్తే అప్పుడు నోటీస్ జారీ చేసి వారి వాదన వినాలని చట్టం చెబుతుందని కేసీఆర్ తరఫు న్యాయవాది వెల్లడించారు. నివేదికలో తీవ్ర ఆరోపణలు చేయడం , పిటిషనర్ పరువు, కీర్తికి నష్టం కలిగేలా చేయడం సరైంది కాదని హైకోర్టుకు తెలిపారు. దే సమయంలో ప్రభుత్వ తరఫు న్యాయవాదులు కూడా పలు అంశాలను ప్రస్తావించారు. 'కాళేశ్వరం ప్రాజెక్టులో ఏం జరిగిందో తెలుసుకునే హక్కు ప్రభుత్వానికి ఉంది. కేసీఆర్, హరీశ్ రావుకు విచారణ కమిషన్ తగిన అవకాశం ఇచ్చింది. తన విధులు నిర్వహించడం లో స్మిత సబర్వాల్ విఫలం అయ్యారని నివేదిక లో ఉంది' అని ప్రభుత్వం తరఫు లాయర్లు హైకోర్టు ధర్మాసనంకు తెలియజేశారు. ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు తదుపరి విచారణను మంగళవారం మధ్యాహ్నం 2.15 కి వాయిదా వేసింది.

# మోదీ దుర్మార్గాలపై యుద్ధం చేయాలి

మొదటి పేజీ తరువాయి



తెలంగాణలో పార్టీ.. ప్రభుత్వం కలిసి మంచిగా పని చేస్తున్నాయని రాహుల్ పేర్కొన్నారు. సామాజిక అంశాలపై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం పార్లమెంట్‌లో ప్రైవేటు బిల్లు పెట్టాలని పార్టీ సీనియర్ నేత వీహెచ్ కోరగా.. అందుకు రాహుల్ సమ్మతి తెలిపారు. సమావేశంలో రెండు తెలుగు రాష్ట్రాల పీఏసీ సభ్యులు పాల్గొన్నారు. రాహుల్ గాంధీతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, కేసీ వేణుగోపాల్, మీనాక్షి నటరాజన్, మహేష్ గౌడ్, వైఎస్ షర్మిల తదితరులు హాజరయ్యారు. సమావేశం అనంతరం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, కేసీ వేణుగోపాల్.. ఎస్ఏపీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ నుంచి అనంతగిరి హరితా రిసార్ట్స్‌కు బయలుదేరారు. అక్కడ జరుగుతున్న డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో పాల్గొనన్నారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్‌లో కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ పీఏసీ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేసీ వేణుగోపాల్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, తెలంగాణ, ఏపీ పీసీసీ చీఫ్‌లు మహేశ్‌కుమార్ గౌడ్, షర్మిలతో పాటు ముఖ్యనేతలు హాజరయ్యారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రణాళికబద్ధంగా తీసుకోవాల్సిన చర్యలు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై నేతలతో రాహుల్ చర్చించారు. గత 9 రోజులుగా ఏపీ, తెలంగాణ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుల శిక్షణ శిబిరం అక్కడ కొనసాగుతోంది. అంతుకుముందు ఉదయం ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఉదయం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న రాహుల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాదర స్వాగతం పలికారు. అనంతరం ఇరువురూ వికారాబాద్ జిల్లాకు బయలుదేరారు. వికారాబాద్ ఎస్ఏపీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రాంగణంలో పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశానికి రాహుల్ గాంధీ హాజరు అయ్యారు. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. సమావేశంలో ప్రస్తుత రాజకీయ అంశాలు, పార్టీ బలోపేతం తదితర కీలక విషయాలపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులను ఖరారు చేసే అవకాశం ఉంది. రాజ్యసభ రేసులో అభిషేక్ సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి, చిన్నారెడ్డి, వీహెచ్, దొమ్మటి సాంబయ్య, బెల్లయ్య నాయక్, హజ్మతుల్లా హుస్సేన్ ఉన్నారు. వికారాబాద్ చేరుకున్న కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి మంత్రి వివేక్ వెంకటస్వామి స్వాగతం పలికారు. హెలిప్యాడ్ దగ్గర బొకేతో స్వాగతం పలికిన మంత్రి వివేక్ రాహుల్ గాంధీని శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో సంపత్ కుమార్, షబ్బీర్ అలీ, సునీతారావులు రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. సమావేశంలో సంస్థాగతంగా పార్టీ బలోపేతంపై రాహుల్ గాంధీ చర్చించినట్లు సమాచారం. రాహుల్ గాంధీతో పాటు కేసి వేణుగోపాల్ సమావేశంలో పాల్గొన్నారు.

# రాహుల్‌ను ప్రధాని చేయడమే మన కర్తవ్యం

- అందుకోసం కలసికట్టుగా పనిచేద్దాం
- రాహుల్ ప్రధాని అయితేనే దేశానికి క్షేమం సీఎం రేవంత్

**వికారాబాద్, మార్చి 2:** లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యమని తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశం కోసం రాహుల్ ప్రధాని కావాలని ఆయన ఆకాంక్షించారు. ఇందుకోసం మనమంతా కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మోడీ వల్ల దేశానికి తీరని నష్టం జరుగుతోందన్నారు. రాషహుల్ ప్రధాని అయితేనే దేశానికి క్షేమమని అన్నారు. వికారాబాద్ వేదికగా తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణా ముగింపు సమావేశం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీతోపాటు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా జీవితంలో తానెప్పుడూ పైరవీలు చేయలేదన్నారు. గతంలో ప్రజాసమస్యలపై గళం విప్పిన తనపై కేసులు నమోదు చేశారని గుర్తు చేసుకున్నారు. ఆదివారం సైతం తాను కోర్టుకు వెళ్లినట్లు చెప్పుకొచ్చారు. ఈ 19 ఏళ్లలో జడ్పీటీసీ నుంచి తాను సీఎం అయ్యానని గుర్తు చేసుకున్నారు. ఆ క్రమంలో పార్టీ పదవులు సైతం నిర్వహించానని చెప్పారు. ఎమ్మెల్యేగా తాను మంచి అనుభవం పొందానన్నారు. తనపై అనేక కేసులు పెట్టారని.. పరువు నష్టం దావాలు కూడా వేశారని పేర్కొన్నారు. దేశం కోసం, తమ కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాలని పేర్కొన్నారు. సోనియా గాంధీ పేరుతోనే తెలంగాణలో అధికారంలోకి వచ్చామని వివరించారు. ఐదేళ్లు చేసిన పోరాటాల వల్ల రాహుల్ గాంధీ ప్రధాన ప్రతిపక్ష నేత అయ్యారని వివరించారు. దేశం కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాలన్నారు. దేశంలో అనేక సమస్యలపై రాహుల్ గాంధీ పోరాటం చేశారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు.



తెలంగాణ ఇచ్చిన నేతగా సోనియా పేరు చిరస్థాయిగా ఉంటుందని అన్నారు. త్యాగాలు చేసిన కుటుంబం వారిదని అన్నారు.

# రాజ్యసభకు మరో రెండురోజులే గడువు

- వికాబాద్ సభలో రాజ్యసభ ప్రస్తావన
- సామాజిక సమీకరణాల ఆధారంగా ఎంపిక
- సంఘ్విని తమిళనాడు నుంచి పంపాలని సూచన

**వికారాబాద్, మార్చి 2:** రాజ్యసభ నామినేషన్లకు మరో రెండు రోజుల గడువే ఉంది, ఈ రెండు స్థానాలను బలం రీత్యా కాంగ్రెస్ గెలచుకునే అవకాశం ఉంది. అయితే ఇప్పటి వరకు అబ్యరథులను ఖరారు చేయలేదు. వికారాబాద్ వేదికగా జరుగుతున్న డీసీసీ అధ్యక్షుల సమావేశంలో రాజ్యసభ సభ్యుల ఎంపికపై పార్టీ అగ్రనేతలు మధ్య సోమవారం కీలక చర్చ జరిగిందని సమాచారం. సామాజిక సమీకరణలు దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర నేతలను పార్టీ అగ్రనేతలు సూచించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ



చేయని బలమైన నేతలకు ఈ సీట్లు కేటాయించాలనే అంశంపై ఈ సందర్భంగా చర్చ జరిగింది. ఎంపీల రేసులో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీ వీ హన్మంతరావు, బెల్లయ్య నాయక్, దొమ్మాటి సాంబయ్య పేర్లను ఈ సందర్భంగా వారు ప్రస్తావించినట్లు తెలుస్తోంది. రెండు రోజుల్లో రాజ్యసభ అభ్యర్థులను ప్రకటించేలా పార్టీ నేతలు కసరత్తు చేస్తున్నారు. ఈ రాజ్యసభ సభ్యుల ఎంపికపై జరిగిన చర్చలో రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి కేసీ వేణుగోపాల్, టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ న్యాయవాది, మాజీ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీని తమిళనాడు నుంచి రాజ్యసభకు పంపేందుకు తెలంగాణ నేతలు తమ వంతు ప్రయత్నాలను ముమ్మరం చేశారు. 2026, ఫిబ్రవరి 18వ తేదీన రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికల షెడ్యూల్‌ను భారత ఎన్నికల సంఘం విడుదల చేసింది. 10 రాష్ట్రాల్లోని మొత్తం 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ మాసంలో ఈ స్థానాలు ఖాళీ కానున్నాయి. ఆ జాబితాలో తెలంగాణ నుంచి 2 స్థానాలు ఖాళీ కానున్నాయి. బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేశ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ పదవులు ముగియనున్నాయి. వీరి పదవి కాలం ఏప్రిల్ 9వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో రాజ్యసభ ఎంపీల ఎన్నిక అనివార్యమైంది. ఀాజ్యసభ ఎన్నికల నామినేషన్ల దాఖలు చేసే చివరి తేదీ: మార్చి 5 కావడంతో ఎంపిక త్వరగా చేయాలని ఒత్తిడి పెంచారు.

# క్యాతన్‌పల్లి కేసులో బాల్క సుమన్‌కు బెయిల్

**మంచిర్యాల, మార్చి 2:** క్యాతన్‌పల్లి కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కు బెయిల్ మంజూరయ్యింది. కోర్టు రూ. 25వేల పూచీకత్తుతో, షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. సోమవారం ఉదయం బాల్క సుమన్ కస్టడీ పిటిషన్‌ను వాయిదా వేసిన కోర్టు సాయంత్రం బెయిల్ మంజూరు చేసింది. అధికార కాంగ్రెస్ పార్టీ బాల్కసుమన్‌కు బెయిల్ రాకుండా అడుగడుగునా అడ్డుపడింది. బెయిల్ పిటిషన్‌పై మంచిర్యాల కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ పోలీసులతో జిల్లా కోర్టులో అప్పీల్ చేయించింది. పోలీసులు దాఖలు చేసిన కస్టడీ పిటిషన్‌పై తాజాగా విచారణ జరిపిన జిల్లా కోర్టు ఈ నెల 5వ తేదీకి వాయిదా వేసింది. ఇక బెయిల్ పిటిషన్‌పై లంచ్ తర్వాత తీర్పును వెల్లడించింది. గత 15 రోజులుగా ఆదిలాబాద్ జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న మాజీ ఎమ్మెల్యేను బీఆర్ఎస్ అగ్ర నాయకులు పరామర్శించి ప్రభుత్వ నిరంకుశత్వాన్ని ప్రశ్నించారు. క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు అధిక సంఖ్యలో గెలుపొందింది. అయితే మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికను కాంగ్రెస్ అడ్డుకుని చెన్నూర్ నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్‌తో పాటు మరో 20 మందిపై అక్రమ కేసులు బనాయించి జైలులో బంధించింది.



# మత్తు మందు ఇచ్చి విద్యార్థినిపై లైంగిక దాడి

## నగ్న ఫొటోలు సోషల్ మీడియాలో పెడుతానని బెదిరింపు..!

**హైదరాబాద్, మార్చి 2:** హైదరాబాద్ బాచుపల్లిలోని ఒక ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థినిపై ఓ యువకుడు లైంగిక దాడికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆమెకు మత్తు మందు ఇచ్చిన అశోక్ ఆమెపై లైంగికంగా దాడి చేయడమే కాకుండా.. మాట వినకుంటే నగ్న ఫొటోలను సోషల్ మీడియాలో పెడుతానని ఆమెను బెదిరించాడు. అతడి వేధింపులు తాళలేక సదరు యువతి శనివారం ఆత్మహత్యాయత్నం చేసింది. దాంతో.. విషయం తెలుసుకున్న ఆమె తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేస్తున్నారు. ఆశిష్ అనే విద్యార్థి గత ఏడాది కాలంగా 'ఏఎన్‌సీ' అనే డార్క్ వెబ్ నుండి తన కూతురికి చాక్లెట్లు, టాబ్లెట్లు ఇచ్చి కాలేజ్, హోటల్లో లైంగిక దాడులకు పాల్పడుతున్నాడని బాధితురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆశిష్ అతని స్నేహితుడు ప్రవీణ్ కూడా వరుసగా తన కుమార్తెపై లైంగిక దాడికి పాల్పడ్డారని ఆమె తెలిపింది. తాను చెప్పినట్లు చేయకపోతే న్యూడ్ ఫోటోలు సోషల్ మీడియాలో పెడతానని బెదిరించాడని, కాలేజ్ సిబ్బందికి ఫిర్యాదు చేసినా స్పందన లేదని బాధితురాలి తల్లి పోలీసుల మందు తన బాధను వెళ్లబోసుకుంది.



# తెలంగాణ కాంగ్రెస్‌కు 'ఏటీఎం'గా మారిందా?

- రాహుల్ పర్యటనపై కేటీఆర్ సెటైర్లు
- అన్నారం బ్యారేజీ కూల్చివేతకు కుట్రలు
- ఎక్స్‌కవేటర్లతో ఇసుక తవ్వకాలే నిదర్శనమని వ్యాఖ్య
- సూర్యాపేట మైనింగ్‌అక్రమాలపై సీఎంకు బహిరంగ లేఖ



**హైదరాబాద్, మార్చి 2 :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటనపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోమవారం వికారాబాద్‌లో రాహుల్ పర్యటిస్తున్న వేళ, ఎక్స్ వేదికగా కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి వ్యంగ్యంగా స్వాగతం పలికిన కేటీఆర్, తెలంగాణను ఏఐసీసీకి 'ఏటీఎం'గా మార్చేశారని ఎద్దేవా చేశారు. గాంధీ కుటుంబానికి రూ.1000 కోట్లు ఇస్తానని గతంలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, ఇప్పుడు ఆ నిధుల వసూలు కోసమే రాహుల్ ఇక్కడికి వచ్చారా? అని ప్రశ్నించారు. కేవలం రాజకీయాల కోసమే కాకుండా, అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అమలు చేస్తామని చెప్పిన 6 గ్యారంటీలు మరియు 420 ఇతర వాగ్దానాల పురోగతిపై కూడా రాహుల్ దృష్టి సారించాలని కేటీఆర్ సూచించారు. మరోవైపు, కాళేశ్వరం ప్రాజెక్టును దెబ్బతీసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. మేడిగడ్డ తర్వాత ఇప్పుడు అన్నారం బ్యారేజీని కూల్చేందుకు కుతంత్రాలకు తెరతీశారని మండిపడ్డారు. బ్యారేజీ పిల్లర్ల వద్ద నిబంధనలకు విరుద్ధంగా భారీ ఎక్స్‌కవేటర్లతో ఇసుక తవ్వకాలు జరపడం దుర్మార్గమైన చర్య అని, ఇది అత్యంత పెద్ద నేరమని ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ నేతల ఇసుక మాఫియా పగలు, రాత్రి తేడా లేకుండా వనరులను దోచుకుంటూ బ్యారేజీ ఉనికినే ప్రమాదంలోకి నెడుతోందని ధ్వజమెత్తారు. ప్రాజెక్టును బలహీనపరిచి ఆ నిందను బీఆర్‌ఎస్‌పై వేయడమే ప్రభుత్వ పన్నాగమని, దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వరప్రదాయిని అయిన కాళేశ్వరం విషయంలో కాంగ్రెస్ చేస్తున్న అరాచకాలను అన్నదాతలు క్షమించరని ఆయన హెచ్చరించారు.

### సూర్యాపేట మైనింగ్‌పై బహిరంగ లేఖ

సూర్యాపేట జిల్లాలో జరిగిన మైనింగ్ ఈ-వేలంలో భారీ అక్రమాలు చోటుచేసుకున్నాయని పేర్కొంటూ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. సుమారు 1,100 ఎకరాల రిజర్వ్ ఫారెస్ట్ భూములపై స్పష్టత లేకుండానే వేలం నిర్వహించడం మినరల్ ఆక్షన్ రూల్స్-2015కు విరుద్ధమని ఆరోపించారు. కీలక సాంకేతిక వివరాలు, జియోలాజికల్ నివేదికలు లేకుండానే కంపెనీలను ఎంపిక చేయడంపై ఆయన తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. హైకోర్టు సూచనలను పక్కనపెట్టి, పర్యావరణ అనుమతులు పూర్తికాకముందే ప్రిఫర్డ్ బిడ్డర్లను ప్రకటించడం ప్రభుత్వ పారదర్శకతను ప్రశ్నిస్తోందని అన్నారు. ఈ అక్రమ టెండర్లను తక్షణమే రద్దు చేసి, స్వతంత్ర విచారణ జరిపించాలని, శాస్త్రీయ సర్వేల తర్వాతే కొత్త వేలం నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. మొత్తానికి, రాష్ట్ర వనరుల దోపిడీయే ధ్యేయంగా కాంగ్రెస్ 'ప్రజా పాలన' సాగుతోందని కేటీఆర్ నిశిత విమర్శలు చేశారు.

# బాన్సువాడ ఘటన దురదృష్టకరం

- హిందువులంతా ఐక్యంగా పోరాడాలి
- హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చేస్తున్నారు
- ఖమ్మంలో పేదల ఇళ్లను కూల్చి రోడ్డున పడేశారు
- కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు



**కామారెడ్డి, మార్చి 2:** హిందూ ధర్మ పరిరక్షణ కోసం అందరం కలిసి పోరాడాల్సిన సమయం వచ్చిందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఇటీవల బాన్సువాడలో జరిగిన ఘటన దురదృష్టకరమని చెప్పారు. కామారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను ప్రభుత్వం కూల్చేస్తోందని సంజయ్ ఆరోపించారు. పెద్దలతో బేరసారాలు కుదుర్చుకుని వారి జోలికి వెళ్లడం లేదన్నారు. మూసీ ఒడ్డున గాంధీ విగ్రహం పేరిట, ఖమ్మంలోని భూదాన్ భూముల్లో పేదల ఇళ్ల కూల్చివేతలు చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బఫర్ జోన్‌లో ఎన్ని ఇళున్నాయి? ఎన్ని కూల్చారు? అనే దానిపై చర్చకు సిద్ధమా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఏఐసీసీ అగ్రనేత, లోక్సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటనపై బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆయన పర్యటన పాకెట్ మనీ కోసమేనా అని ప్రశ్నించారు. గాంధీ కుటుంబానికి కాంగ్రెస్ రూ.10 వేలకోట్లు ఇవ్వగలదని సీఎం రేవంత్ రెడ్డే చెప్పారన్నారు. ఒక్క తెలంగాణ నుంచే వెయ్యి కోట్లు గాంధీ కుంబానికి వెళ్తాయని ఆరోపించారు. కామారెడ్డి బాన్సువాడలో జరిగిన కలహాలలో జైలుకి పోయిన బాధితుల కుటుంబ సభ్యులను బండి సంజయ్ పరామర్శించారు. ముఖ్యమంత్రి బలిసినోడిని వదిలి పెట్టి నిరుపేదల జోలికి పోతున్నారు. రాహుల్ గాంధీ చేస్తున్నది రాజకీయ పర్యటనా? లేక కలెక్షన్ల సమీక్షనా? అని రాష్ట్రం చూస్తుందని అన్నారు. హైదరాబాద్ లో ఫాతిమా కళాశాలను వదిలి పెట్టి ఖమ్మంలో కళాశాలలను కూల్చిన గొప్పతనం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది. రాష్ట్ర ముఖ్యమంత్రి పేదల జోలికి వస్తే అదే బోల్డోజర్లు తీసుకుని నీపైకి వస్తాం. గడిచిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయక పోయినా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మనం తీసుకున్న తప్పుడు నిర్ణయం వల్లనే మనం ఈ గోస పడుతున్నాం. వచ్చే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో మనం ఆలోచించి ఓటు వేయాలి. కామారెడ్డిలో జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నిస్తే ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డిపై దాడి చేశారు. కాంగ్రెస్ పార్టీ దాడులు చేస్తే మేము సహించి ఊరుకోవడానికి బిఆర్ఎస్ నాయకులం కాదు. దేశంలో 20 రాష్ట్రాల్లో మేము అధికారంలో ఉన్నాం. అరాచకాలు, కూల్చివేతలు వెంటనే మానండి, ఇలాంటివి పునరావృతం అయితే మా ప్రణాళిక మేము సిద్ధం చేసుకుంటాం. గత 9 రోజులుగా వికారాబాద్ జిల్లా అనంతగిరి గుట్టల్లో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన డీసీసీ అధ్యక్షుల శిక్షణ శిబిరం కొనసాగు వేశంలో పాల్గొని డీసీసీ అధ్యక్షులు, ముఖ్య నేతలకు దిశా నిర్దేశర చేసేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ ఇక్కడికి వచ్చారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రణాళిక బద్ధంగా తీసుకోవాల్సిన చర్యలు, పార్టీ కా ర్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై వారితో చర్చించారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ రాహుల్ను ఉద్దేశిం చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.

# మూసీపై బీఆర్ఎస్, బీజేపీ గోల

- గుజరాత్ వెళ్లి వివరాలు తెలుసుకోవాలి
- మండిపడ్డ మంత్రి వాకిటి శ్రీహరి



**హైదరాబాద్, మార్చి 2:** హైదరాబాద్ నగరంలో మూసీ ప్రక్షాళన చేసి గోదావరి నీటిని తెచ్చి కలపాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తుంటే భాజపా, భారాసలు అడ్డుపడుతున్నాయని మంత్రి వాకిటి శ్రీహరి విమర్శించారు. మూసీ ప్రక్షాళనతో నగరం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. సబర్మతి నది ప్రక్షాళనకు, మూసీ ప్రక్షాళనతో సంబంధం లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అంటున్నారని, ఆయన మాటలన్నీ అవాస్తవాలని తమ పరిశీలనలో తేలిందన్నారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో సబర్మతి నదిని 22 కిలోమీటర్ల దూరం ప్రక్షాళన చేయడానికి గుజరాత్ ప్రభుత్వం పది వేలమందిని తరలించినట్లు అక్కడి అధికారులే స్వయంగా చెప్పారని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిలతో కలసి ఆయన సబర్మతి రివర్ ఫ్రంట్‌ను సందర్శించారు. అలగే విజయ డెయిరీ ఛైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, మదర్ డెయిరీ ఛైర్మన్ మధుసూదన్‌రెడ్డిలతో కలిసి ఆనంద్ అమూల్ పాల కేంద్రాన్ని కూడా సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సబర్మతి నీటిని ప్రక్షాళన చేసి పంటలకు అందిస్తున్నారని తెలిపారు. సబర్మతికి నీళ్లు నర్మదా నది నుంచి వస్తుంటే మూసీకి గోదావరి నుంచి తేవాలనేది రాష్ట్రప్రభుత్వ సంకల్పమని వివరించారు. సబర్మతి ప్రక్షాళనకు 2004 నుంచి 2014 వరకు 10 వేల మందిని తరలించినట్లు గుజరాత్ అధికారులు చెప్పారని, కానీ ఎవరినీ తరలించలేదని రామచందర్‌రావు అబద్దాలాడుతున్నారని శ్రీహరి మండిపడ్డారు. మూసీ ప్రక్షాళన చేపట్టకుండా.. మురికికూపంలోనే బతుకుదామా అని ప్రశ్నించారు. రేవంత్‌మూసీ ప్రక్షాళన చేస్తే ఎప్పటికీ సీఎంగా ఉండిపోతారని భయపడి భాజపా, భారాస నేతలు వ్యతిరేకిస్తున్నారని చామల చెప్పారు. హరీశ్, రామచందర్‌రావు సబర్మతి ప్రక్షాళన జరిగిన తీరుచూసి మాట్లాడాలన్నారు. అలాగే గుజరాత్ తరహాలో తెలంగాణలో పాడి రంగాన్ని అభివృద్ధి చేస్తామని, రైతులకు ఆదాయం, మహిళలకు ఆర్థిక సాధికారత, గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని శ్రీహరి తెలిపారు. మంత్రి తదితరులు ఆదివారం గుజరాత్‌లోని అమూల్ పాల ఉత్పత్తి ప్లాంటును సందర్శించారు.

# గిరిజన ఫ్యాబ్రిక్ బ్లాక్ ప్రింటింగ్ శిక్షణ ముగింపు

**హైదరాబాద్, మార్చి 2:** హైదరాబాద్ లోని గిరిజన సాంస్కృతిక పరిశోధన-శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో గత 5 రోజులుగా జరుగుతున్న గిరిజన ఫ్యాబ్రిక్ బ్లాక్ ప్రింటింగ్ శిక్షణ సోమవారం విజయవంతంగా ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గిరిజన సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు విట్టా సర్వేశ్వర్ రెడ్డి శిక్షణను పూర్తి చేసిన 30మంది గిరిజన టీచర్లను అభినందించి తమతమ పాఠశాలల్లో విద్యార్థులకు ఈ ఫ్యాబ్రిక్ బ్లాక్ ప్రింటింగ్ కళను నేర్పించి వారి అభిరుచికి, ఆర్థికాభివృద్ధికై కృషి చేయాలని సూచించారు. కార్యక్రమ నిర్వాకులు గిరిజన సాంస్కృతిక పరిశోధన-శిక్షణ సంస్థం సంచాలకులు వేమూరి సముజ్వల మాట్లాడుతూ ఈ అరుదైన శిక్షణ కార్యక్రమానికి వెసులుబాటు కల్పించిన గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సబ్యసాచి ఘోష్‌కి కృతజ్ఞతలు తెలుపడంతో పాటు ఈ శిక్షణలో నైపుణ్యం సాధించినవారు తమ తమ ఐటీడీఏలలో ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి వందలాది మంది విద్యార్థుల అభ్యున్నతికై కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నిష్ణాతులైన అభ్యర్థులు తాము తయారు చేసిన బ్లాక్ ప్రింటెడ్ ఫ్యాబ్రిక్స్ - చీరలు, షాలువాలు, డ్రెస్ మెటీరియల్స్- ప్రదర్శించి చూపరులను ఆకట్టుకున్నారు. శిక్షణనిచ్చిన సునీతప్రసాద్ మాట్లాడుతూ ఈ కళకు అంతర్జాతీయ స్థాయి మార్కెట్ రెడీగా ఉందని, రెండు - మూడు రెట్లు లాభం వస్తుందని, గిరిజనులు తయారు చేసిన మెటీరియల్ను కొంతకాలం తమ సంస్థ ద్వారానే కొని వారికి మంచి మార్కెట్ చూపించగలమని అన్నారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ జాయింట్ డెరెక్టర్లు శ్రీ పోచం, సంధ్యారాణి, సూపరింటిండింగ్ ఇంజనీర్ శ్రీమతి హేమలత, గిరిజన మ్యూజియం క్యురేటర్ డా. ద్యావనపల్లిత్యనారాయణ, పీఈటీసీ కోఆర్డినేటర్ శైలజ తదితరులు పాల్గొన్నారు.



# నేడు సంపూర్ణ చంద్రగ్రహణం

### ఆకాశంలో కనిపించనున్న బ్లడ్‌మూన్

**హైదరాబాద్, మార్చి 2:** మంగళవారం రాత్రి ఆకాశంలో అద్భుత ఘట్టం ఆవిష్కృతం కానుంది. సంపూర్ణ చంద్రగ్రహణంతో ఈ అవకాశం దక్కనుంది. ప్రపంచవ్యాప్తంగా 'బ్లడ్‌మూన్' కనువిందు చేయనుంది. మంగలశారం మధ్యాహ్నం 3.20 గంటల ప్రాంతంలో బ్లడ్‌మూన్ దశ ప్రారంభం కానుంది. అయితే, దీని ప్రభావం మాత్రం 4.34 గంటల నుంచి మొదలవ్వనుంది. ఇండియాలోని చాలా రాష్ట్రాల్లో బ్లడ్‌మూన్‌ను చూడాలంటే సూర్యాస్తమయం వరకు వేచి చూడాల్సిందే. ఇక, తెలుగు రాష్ట్రాల్లో కూడా సాయంత్రం 6 గంటల తర్వాతే బ్లడ్‌మూన్ ఉంటుంది. గ్రహణం ముగిసే చివరి ఘట్టాన్ని వీక్షించే అవకాశం కూడా తెలుగు రాష్ట్రాలకు ఉండనుంది. భూమి నీడ చంద్రునిపై పూర్తిగా పడినప్పుడు సంపూర్ణ చందగ్రహణం ఏర్పడుతుంది. భూ వాతావరణం సూర్యకాంతిని వక్రీకరించి, కేవలం ఎరుపు రంగు కిరణాలను మాత్రమే చంద్రునిపైకి ప్రసరింపజేస్తుంది. దీని వల్ల చంద్రుడు ఎరుపు రంగులో మెరుస్తూ కనిపిస్తాడు. చంద్రుడు ఎరుపు రంగులో కనిపిస్తాడు కాబట్టి.. దాన్ని 'బ్లడ్‌మూన్' అని పిలుస్తారు. చంద్రునిపై భూమి నీడ దాదాపు ఒక గంట రెండు నిమిషాల పాటు పడనుంది. అయితే, ఇండియాలోని ప్రజలు బ్లడ్‌మూన్‌ను కొంత సమయం పాటు మాత్రమే చూసే అవకాశం ఉంటుంది. దేశంలోని చాలా నగరాల్లో 7 నుంచి 25 నిమిషాల పాటు బ్లడ్‌మూన్‌ను వీక్షించే అవకాశం ఉంటుంది. దేశ రాజధాని ఢిల్లీ ప్రజలకు దాదాపు 20 నిమిషాలకుపైగా సమయం వరకు గ్రహణాన్ని వీక్షించనున్నారు. ఈ అద్భుత దృశ్యాన్ని వీక్షించడానికి భారతదేశంలోని తూర్పు, ఈశాన్య ప్రాంతాలు అత్యంత అనుకూలమైనవి. ఈ ప్రాంతాల్లో త్వరగా చంద్రోదయం అవుతుంది కాబట్టి గ్రహణం ఎక్కువ సేపు ఉంటుంది. ఇటానగర్,గువహటి, సిలిగురి, కోల్‌కతా వంటి నగరాల్లో గ్రహణం అత్యంత స్పష్టంగా, ఎక్కువ సమయం పాటు కనిపిస్తుందని ఖగోళ శాస్త్రవేత్తలు వెల్లడించారు.

# కుమ్మెర ఘటనపై కలెక్టర్ నివేదిక

### బీసీ కమిషన్‌కు సమర్పించినట్లు వెల్లడి

**హైదరాబాద్, మార్చి 2 :** తెలంగాణ బీసీ కమిషన్ గత నెల 23వ తేదీన నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్‌ను కుమ్మెర జాతర సంఘటనకై నివేదిక కోరడం జరిగింది. కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, శ్రీమతి రంగు బాలలక్ష్మి 24వ తేదీన కుమ్మెర గ్రామాన్ని సందర్శించి వివరాలు తెలుసుకోవడం జరిగింది. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బధ్వావత్ సంతోష్ పంపిన తమ నివేదిక బీసీ కమిషన్‌కు చేరింది. అందులో పాప తండ్రి గణెష్‌కు డిస్టిక్ర్ అడ్మినిస్టేట్రివ్ ఫండ్ నుండి ఒక లక్ష రూపాయలు ఇవ్వడం జరిగింది. పాప తండ్రి గణెలిష్‌కు నాగర్‌కర్నూల్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో అవుట్‌సోర్సింగ్ జాబ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. పాప తండ్రి గణెలిష్‌కు 2 పడకల గదిని ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ పాప కుటుంబంతో మాట్లాడి, అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ రిపోర్టులో 18వ తారిఖునాడు కుమ్మెర మల్లన్న జాతర నుండి 21వ తారీఖు వరకు జరిగిన అన్ని సంఘటనలను కూలంకుషంగా వివరించడం జరిగింది. 17 ఫిబ్రవరి నుండి 20 ఫిబ్రవరి వరకు ఆ జాతరలో సుమారు 20 వేల భక్తులు పాల్గొన్నారని తెలపడం జరిగింది. పాప తల్లి శ్రీమతి మౌనిక కులాన్ని నిర్ధారించడానికి ఆధారంగా ఆమె ఎటువంటి సర్టిఫికేట్లు ఇప్పటివరకు అందజేయలేదని తెలిపారు. శ్రీమతి మౌనిక కులాన్ని నిర్ధారించడానికి మహమ్మదాబాద్ తహశీల్‌దార్‌కు ఆదేశించగా మౌనిక తల్లి బాలక్రిష్ణమ్మ పిచ్చగుంట్ల (వంశరాజ్) కులానికి చెందినదని తెలపడం జరిగింది.

# గవర్నర్, సిఎం హోళీ శుభాకాంక్షలు

హైదరాబాద్, మార్చి 2: తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హోళీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతి పండుగగా హోళీని ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రేమ, ఆప్యాయత సంతోషాల హరివిల్లుగా, శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే పండుగ హోలీ అని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. సహజ సిద్ధమైన రంగులు, సాంప్రదాయ పద్ధతులతో పండుగను జరుపుకోవాలన్నారు. కులమతాలకు అతీతంగా ప్రజల సమైక్యతను చాటే పండుగ హోళీని వేడుకగా జరుపుకోవాలని అన్నారు. అలాగ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కూడా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండగ ప్రజల్లో రంగులు నింపాలని కోరుకున్నారు.

# విజయ్ దంపతులకు కలెక్టర్ అభినందన



**నాగర్ కర్నూలు, మార్చి 2:** సినీ హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మిక మందాన నూతన దంపతులకు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ దంపతులు కలిసి అభినందించారు. బల్మూరు మండలం తుమ్మన్‌పెట్ గ్రామంలో సోమవారం నిర్వహించిన సత్యనారాయణ వ్రతంలో నూతన దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దంపతులు జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలిపారు. తమ అభిమాన నటులు సొంత ఊరిలో ఇంత సాదాసీదాగా, సంప్రదాయబద్ధంగా వేడుకలు జరుపుకోవడం చూసి అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలోని వీధులన్నీ జనంతో కళకళలాడాయి.స్టార్ కపుల్ రాక నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు. వారి నివాసం వద్ద ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది కఠిన ఆంక్షలు అమలు చేస్తున్నారు. ముందస్తు పాసులు ఉన్న వారినే లోపలికి అనుమతిస్తున్నారు. అచ్చంపేట డీఎస్పీ ప్లలె శ్రీనివాస్ నేతృత్వంలో సీఐ నాగరాజు, బల్మూరు ఎస్సై రాజేందర్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు.



సంపాదకీయం

# అనిశ్చితిలో ఇరాన్ భవితవ్యం

అమెరికా యుద్ధ దాహానికి ప్రపంచం వణుకుతోంది. బడిత ఉన్నోడిదే బర్రె అన్నచందంగా అమెరికా తన ఆయుధాలతో ప్రపంచాన్ని బెదిరిస్తోంది. దారికి రాని వారిపై దాడికి తెగిస్తోంది. మొన్న వెనిజువెలా, ఇప్పుడు ఇరాన్ దేశాలు దెబ్బతిన్నాయి. ప్రపంచ దేశాల్లో అస్థిరతను సృష్టించడం, తమ దారికి తెచ్చుకో వడం అలవాటుగా చేసుకుంది. ఆయుధాలు లేదా, సుంకాలతో బెదరిస్తోంది. భారత్‌ను కూడా ఇదే తరహాలో ఇబ్బందులు పెడుతోంది. తాజా యుద్ధంతో భారత్ తన వ్యూహాలను మార్చుకోవాలి. స్వతహాగా ఆలోచన చేయాలి. గతంలో ఇరాక్‌ను ధ్వంసం చేసిన అమెరికా ఇప్పుడు ఇరాన్‌ను తుదముట్టిం చింది. రేపు ఎవరన్న ప్రశ్న ఉదయిస్తోంది. ఇది నయా నియంతల కాలంగా మారింది. ఓ వైపు అమెరికా, మరోవైపు ఇజ్రాయిల్ కలసి ఆడుతున్న యుద్ధంలో ప్రపంచ దేశాలకు వణుకు పుట్టేలా ఉంది. అయితే ఇరాన్ కూడా ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా హమాస్, హిజ్బుల్ సంస్థలను ప్రోత్సహించి ఇజ్రాయిల్ పతనాన్ని కోరుకుంది. ఇరాన్‌ను అభివృద్ధి చేసుకునే పనిని వదిలి ఇజ్రయిల్‌తో పంతం పెట్టుకుంది. అణు కార్యక్రమాలను విస్తరించుకుంది. అదే ఇప్పుడు ఖమేనీ పతనానికి దారితీసింది. దశాబ్దాల పాటు తిరుగులేని రీతిలో ఇరాన్‌ను శాసించిన అగ్ర నాయకుడు ఖమేనీ..ప్రత్యర్థి దాడిలో సులువుగా ప్రాణాలు కోల్పోవడం ఆశ్చర్యపరయడం లేదు. ఎందుకంటే కొన్ని నెలలుగా ఖమేనీ కదలికలపై దృష్టి పెట్టిన అమెరికా, ఇజ్రాయెల్ మట్టుపెట్ట గలిగాయి. ఆధునిక సాంకేతికతో ఖమేని ప్రాంతాన్ని గుర్తించి దాడి చేసారు. అమెరికా దాడులు దాదాపు ఖాయమని కొద్ది రోజులుగా స్పష్టమవుతున్నా ఆయనను సురక్షితంగా ఉంచడంలో అక్కడి అధికార యంత్రాంగం పూర్తిగా విఫలం అయ్యింది. అమెరికా అందించిన రహస్య సమాచారం ఆధారంగా ఇజ్రాయెల్.. శనివారం మెరుపు వేగంతో స్పందించి దాడికి దిగడంతో తప్పించుకోవడానికి ఖమేనీకి అవకాశం దక్కలేదు. తమ అణు కేంద్రాలను తొలుత లక్ష్యంగా చేసుకోవచ్చని ఇరాన్ నిఘా వర్గాలు భావించాయి. కానీ తొలి దాడి నేరుగా ఖమేనీపైనే జరుగుతుందని ఊహించలేకపోయాయి. ఈ క్రమంలో ఇరాన్ భవితవ్యం ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైనా ఇరాన్ తన ఛాందసవాద పంథాను వీడాలి. ఉగ్రవాదులను ప్రోత్సహించి, ఇతర దేశాలపై పురిగొల్పే విధానాల నుంచి తప్పుకోవాలి. ప్రజలంతా ఎవరికి తోచినట్లు వారు బతికేలా చేసుకోవాలి. పాకిస్తాన్ కూడా ఇలాగే ఉగ్రవాదులను ఎగదోస్తూ వచ్చింది. చివరకు సహనం నశించిన భారత్ ఆపరేషన్ సిందూర్‌తో దాడులు చేసింది. అయితే చావుతప్పి కన్ను లొట్టపోయి నట్లుగా ఇప్పుడు పాక్ పరిస్థితి మారింది. అఫ్గాన్తోఓ కయ్యానికి దిగింది. ఇది దేశాన్ని అతలాకుతలం చేస్తుందన్న విషయం గుర్తించడం లేదు. ఇక ఇరాన్ కూడా ఛాందసవాద భావాలతో రగిలిపోతోంది. ఖమేనీ రాకతో ఇరాన్ మళ్లీ మతఛాందసవాదంలోకి నెట్టబడింది. అక్కడ ప్రజలు ఇటీవలే ఖమేనీ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. ప్రభుత్వ దాడుల్లో వేలాదిమంది హతం అయ్యారు. అంతర్గతంగా కూడా ఇరాన్ నాయకత్వం ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో అమెరికా కూడా పాచిక వేసి ఖమేనీని మట్టు పెట్టింది. గత ఏడాది ఇరాన్‌లోని అణు స్థావరాలపై దాడికి సన్నద్ధమవుతున్న తరుణంలోనే.. ఖమేనీ ఎక్కడ దాగున్నారో తమకు తెలుసని, కావాలనుకుంటే ఆయనను చంపగలిగి ఉండేవారమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. నాటి నుంచి ఈ పటిష్ట నిఘా నెట్‌వర్క్‌ను అమెరికా గూఢచర్య సంస్థ సీఐఏ కొనసాగించింది. గత ఏడాది 12 రోజుల యుద్ధం సమయంలోనే ఖమేనీ, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ దళం మధ్య కమ్యూనికేషన్ సాగుతున్న తీరు, అత్యవసర సమయాల్లో వారు చేపడుతున్న చర్యల గురించి మరింత ఎక్కువగా తెలుసుకుంది. ఇరాన్ సుప్రీం నేత నిర్దిష్ట ప్రదేశాన్ని గుర్తించిన జెట్‌లు అత్యంత కచ్చితత్వంతో దాడులు చేశాయి. ఖమేనీ ప్రాంగణం ధ్వంసమైనట్లు ఉపగ్రహ చిత్రాలు నిర్ధారించాయి. దానిపై 30 బాంబులను ప్రయోగించి నట్లు తెలుస్తోంది. ఖమేనీపై దాడికి శక్తిమంతమైన 'బంకర్ బస్టర్' బాంబులను కూడా వాడినట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పుడు భవిష్యత్ ఏంటన్నది ఇరాన్ ఆలోచించాలి. ఇరాక్ పతనమైనట్లే ఇరాన్ కూడా పతనమవుతుందా లేక లేచి నిలబడుతుందా అన్నది చూడాలి. ఆయుధ పోటీలో ఇప్పుడు ఈ యుద్ధం పరాకష్టగా చూడాలి. ఇరాన్ ప్రజలను ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలన్న ఆలోన తదుపరి నాయకత్వం చేయాలి. ప్రపంచ దేశాల్తో తనకుంటూ స్థానాన్ని పదిలం చేసుకోవాలి. ఎందుకంటే ఆయతుల్లా అలీ ఖమేనీ మరణం ఇరాన్‌కు భారీ దెబ్బ! 37 ఏళ్లుగా దేశాన్ని పాలిస్తున్న ఆయన సేవలను కోల్పోవడంతో టెహ్రాన్ ప్రస్తుతం కొంత ఉక్కిరిబిక్కిరి అవుతుందనడంలో సందేహం లేదు. అయితే- ఖమేనీ కన్నుమూసినంత మాత్రాన.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆశిస్తున్నట్లుగా ఇరాన్‌లో ఇప్పటికిప్పుడు అధికార మార్పిడి జరిగే అవకాశాలు మాత్రం లేవు! సుప్రీం లీడర్ లేకపోయినా పాలనా వ్యవహారాలు సజావుగా సాగేందుకు అవసరమైన వ్యవస్థ అందుబాటులో ఉండటం, కొత్త పాలకుడి నియామకానికి స్పష్టమైన మార్గనిర్దేశకాలు ఉండటమే అందుకు కారణం. ఖమేనీ మరణంతో ఇప్పటికే ఈ మండలి చేతుల్లోకి ఇరాన్ పాలనా బాధ్యతలు వెళ్లాయి. ఇందులో దేశాధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్, న్యాయ వ్యవస్థ అధిపతి ఘొలామ్ హుసేన్ మొహసెనీ ఎజెహీలకు తోడు తృతీయ సభ్యుడిగా ఆయతుల్లా అలీ రెజా అరాఫీ ప్రస్తుతం ఎంపికయ్యారు. 1979లో ఇరాన్‌లో ఇస్లామిక్ విప్లవం వచ్చింది. అప్పుడు సుప్రీం లీడర్‌గా ఆయతుల్లా రూహుల్లా ఖొమైనీ నియమితులయ్యారు. 1989లో ఆయన చనిపోయాక.. ఖమేనీకి ఆ పదవి దక్కింది. ఖమేనీ కుమారులలో ఒకరైన 56 ఏళ్ల ముజ్తబా ఖమేనీ ప్రస్తుతం దేశాధినేత అవుతారనే ప్రచారం జరుగుతోంది. గతంలో ప్రభుత్వ పదవిని నిర్వహించిన అనుభవమేదీ ముజ్తబాకు లేదు. ఆయన్ను సుప్రీం లీడర్‌గా నియమిస్తే మతపెద్దల కమిటీపై దేశ ప్రజల్లో ఆగ్రహం పెరగొచ్చనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. వారసత్వ రాజకీయాలను ప్రోత్సహించడం మత సిద్ధాంతాలకు విరుద్ధమని కూడా పలువురు చెబుతున్నారు. ఇకపోతే తరిఉగుబాటు చేయాలన్న ట్రంప్ సూచనలను ఇరాన్ ప్రజలు అంగీకరించరు. కాబట్టి ప్రస్తుతం అమెరికాను విశ్వసించి ఇరాన్‌వాసులు తిరుగుబాటు చేసే అవకాశాలు లేనట్టే! కొత్త నాయకత్వం ఎవరికి దక్కినా ఇరాన్ పునర్నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగాలి.

# పశ్చిమాసియాలో ప్రళయ ఘోష

## రగిలిపోతున్న మిడిల్ ఈస్ట్!

- ఖమేనీ మృతి ప్రతీకారంతో రగులుతున్న ఇరాన్
- ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలపై క్షిపణుల వర్షం
- ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కార్యాలయంపై బాలిస్టిక్ క్షిపణితో దాడి చేశామన్న ఇరాన్
- ఇరాన్ లో ఇప్పటివరకు 550 మంది మృతి
- ఆస్పత్రి, బాలికల పాఠశాలపై బాంబుల మోత
- కువైట్‌లో కూలిన అమెరికా ఎఫ్-15 ఫైటర్ జెట్
- తమ క్షిపణులే కూల్చాయని ఇరాన్ ప్రకటన
- సౌదీ అరేబియాలోని అరామ్‌కో చమురు శుద్ధి కేంద్రంపై డ్రోన్ దాడి
- ఇరాన్ దాడులతో వణికిపోతున్న దుబాయ్..
- బుర్జ్ అల్ అరబ్, పామ్ హోటల్ వద్ద డ్రోన్ శకలాలు
- లెబనాన్‌పైనా ఇజ్రాయెల్ విరుచుకుపడటంతో.. ఏడాది తర్వాత హిజ్బుల్లా మళ్లీ దాడులు
- నాపై హత్యాయత్నం చేసినందుకే ఖమేనీని మట్టుబెట్టాం.. యుద్ధం మరో 4-5 వారాలు ఉ ంటుందన్న ట్రంప్
- యుద్ధం ఎఫెక్ట్.. శంషాబాద్ నుంచి 44 గల్ఫ్ విమానాలు రద్దు.. మిడిల్ ఈస్ట్ ప్రయాణాలపై డీజీసీఏ అలర్ట్



**టెహ్రాన్/జెరూసలెం/వాషింగ్టన్, మార్చి 2:** పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు సంయుక్తంగా ఇరాన్‌పై ప్రారంభించిన దాడులు, దానికి ప్రతికారం తీర్చుకునేందుకు ఇరాన్ చేస్తున్న ఎదురుదాడులతో యావత్ మిడిల్ ఈస్ట్ అట్టుడుకుతోంది. యుద్ధం ప్రారంభమైన రోజే ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ, ఇతర సీనియర్ కమాండర్లు మరణించడం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఖమేనీ మృతికి ప్రతీకారంగా ఇరాన్ ఇజ్రాయెల్‌తో పాటు, గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై విరుచుకుపడుతోంది. దాడులు, ప్రతిదాడులతో మూడు రోజులుగా పశ్చిమాసియా దద్దరిల్లుతోంది. ఇరుపక్షాల దాడులకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి:

### ఖమేనీ హతం.. ఇరాన్‌లో దాడుల బీభత్సం

అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా చేపట్టిన 'ఆపరేషన్ రోరింగ్ లయన్/ఎపిక్ ఫ్యూరీ'లో భాగంగా ఇరాన్‌పై భీకర వైమానిక దాడులు జరిగాయి. ఈ ఆపరేషన్‌లో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీతో పాటు ఒకే షాట్‌లో 48 మంది ఇరాన్ టాప్ లీడర్లు మరణించారు. సోమవారం తెల్లవారుజామున ఉత్తర టెహ్రాన్‌లోని గాంధీ హాస్పిటల్‌పై ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపించింది. ఆస్పత్రి భవనం ధ్వంసం కాగా, దట్టమైన పొగ కమ్ముకుంది. నర్సులు ప్రాణాలకు తెగించి ఇన్సుబేటర్లలో ఉన్న నవజాత శిశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఆసుపత్రులపై దాడుల పట్ల డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ టెడ్రోస్ అధనామ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు దక్షిణ ఇరాన్‌లోని హోర్మోజ్‌గాన్ ప్రావిన్స్ మినాబ్‌లో ఉన్న షాజారే తయ్యిబె బాలికల ప్రాథమిక పాఠశాలపై ఇజ్రాయెల్ జరిపిన దాడిలో మృతుల సంఖ్య 165కి చేరుకుంది. మరో 96 మంది గాయపడ్డారు. ఇజ్రాయెల్ ఈ దాడిని ఖండించగా, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి దాడి ఫోటోలను ఎక్స్ లో పంచుకున్నారు. శనివారం నుంచి జరుగుతున్న ఈ దాడుల్లో ఇరాన్‌లో దాదాపు 550 మంది పౌరులు, అధికారులు మరణించినట్లు ఇరాన్ అధికారిక మీడియా ప్రకటించింది. ఇరాన్ నావికాదళ ప్రధాన కార్యాలయం, ఐఆర్‌జీసీ హెడ్‌క్వార్టర్స్, 9 యుద్ధ నౌకలను తాము ధ్వంసం చేశామని అమెరికా ప్రకటించింది.


### నెతన్యాహు కార్యాలయమే లక్ష్యంగా..

సుప్రీం లీడర్ మరణంతో రగిలిపోతున్న ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్ జీసీ) ప్రతీకార దాడులను ముమ్మరం చేసింది. టెల్ అవీవ్‌లోని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, ఎయిర్ ఫోర్స్ కమాండర్ కార్యాలయాలను తమ 'ఖైబర్ షెకాన్' బాలిస్టిక్ క్షిపణి విజయవంతంగా ఢీకొట్టిందని ఐఆర్‌జీసీ సంచలన ప్రకటన చేసింది. అయితే దీనిని ఇజ్రాయెల్ ఇంకా ధ్రువీకరించలేదు. అంతకుముందు ఇరాన్ జరిపిన క్షిపణి దాడుల్లో జెరూసలేం సమీపంలోని బీట్ షెమేష్‌లో 10 మంది మృతి చెందారు. యుద్ధాన్ని ఆపేందుకు మధ్యవర్తులతో చర్చలు జరుపుతున్నారన్న వార్తలను ఇరాన్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి అలీ లరిజానీ ఖండించారు. అమెరికాతో చర్చల ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

### కువైట్‌లో కుప్పకూలిన అమెరికా జెట్

గల్ఫ్ దేశాలైన యూఏఈ, కువైట్, బహ్రెయిన్, ఖతార్‌లలో ఉన్న అమెరికా బేస్‌లపై ఇరాన్ దాడులు చేస్తోంది. కువైట్ గగనతలంలో ఎగురుతున్న అమెరికాకు చెందిన ఎఫ్-15 ఫైటర్ జెట్‌ను తమ క్షిపణి వ్యవస్థతో కూల్చివేసినట్లు ఇరాన్ వెల్లడించింది. ఇందుకు సంబంధించిన వీడియోను విడుదల చేసింది. అయితే, అక్కడ మోహరించిన ఎంఐఎం-104 పేట్రియాట్ క్షిపణి రక్షణ వ్యవస్థ పొరపాటున ఈ విమానాన్ని కూల్చేసి ఉంటుందని కూడా అనుమానిస్తున్నారు. కూలిపోయే ముందు పైలట్లు పారాచూట్ ద్వారా సురక్షితంగా బయటపడ్డారు. విమాన శకలాలు కువైట్‌లోని మినా అల్ అహ్మది చమురు శుద్ధి కర్మాగారంలో పడటంతో ఇద్దరు కార్మికులు గాయపడ్డారు. కువైట్‌లోని అమెరికా ఎంబసీపై కూడా ఇరాన్ డ్రోన్ దాడి జరిగింది. ఈ పరిణామాలతో బహ్రెయిన్, జోర్డాన్, కువైట్, ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈ దేశాలు ఇరాన్ దాడులను తీవ్రంగా ఖండిస్తూ సంయుక్త ప్రకటన విడుదల చేశాయి.

### నాపై హత్యాయత్నం వల్లే ఖమేనీని చంపా: డొనాల్డ్ ట్రంప్




ఈ ఆపరేషన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ ప్రోద్బలంతో తనపై రెండుసార్లు హత్యాయత్నాలు జరిగాయని, నన్ను పట్టుకోకముందే అతడి కథను మొదటి ప్రయత్నంలోనే నేను ముగించానని ట్రంప్ తెలిపారు. ఇరాన్‌తో యుద్ధం మరో 4 నుంచి 5 వారాలు జరగవచ్చన్నారు. ఈ ఆపరేషన్‌లో ఇప్పటివరకు ముగ్గురు అమెరికా సైనికులు మృతి చెందారని, మరో ఐదుగురు గాయపడ్డారని వెల్లడించారు. మా సైనికుల మృతికి కచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటామని, ఇరాన్ మిలిటరీ ఆయుధాలు వీడితే రక్షణ కల్పిస్తామని, లేదంటే చావు తప్పదని హెచ్చరించారు.

### సౌదీ అరామ్‌కోపై దాడి..

సౌదీ అరేబియాలోని అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రాల్లో ఒకటైన రాస్ తనురాలోని 'అరామ్‌కో రిఫైనరీ'పై ఇరాన్ 'షాహెద్-136' డ్రోన్‌తో దాడి చేసింది. భారీగా మంటలు చెలరేగడంతో రిఫైనరీని తాత్కాలికంగా మూసివేశారు. చమురు రవాణాకు కీలకమైన హార్మూజ్ జలసంధిలో నౌకల రాకపోకలను ఇరాన్ అడ్డుకుంటోంది. దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధర బ్యారెల్‌కు 80 డాలర్లు దాటింది. ధరలు 10 శాతం మేర పెరిగాయి. ఈ యుద్ధం ఇంధన కొరతకు, ద్రవ్యోల్బణానికి దారితీస్తుందని మార్కెట్ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### వణికిపోతున్న దుబాయ్ నగరం

పర్యాటకులకు స్వర్గధామమైన దుబాయ్ ఇరాన్ దాడులతో బిక్కుబిక్కుమంటోంది. దుబాయ్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ఇరాన్ డ్రోన్లను కూల్చివేస్తున్నప్పటికీ, వాటి శకలాలు పడి నష్టం జరుగుతోంది. జెబెల్ అలీ పోర్టు సమీపంలో ఓ డ్రోన్ పడగా, కృత్రిమ దీవి పామ్ జుమైరాలోని ఓ హోటల్ వద్ద శకలాలు పడి మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో ఇద్దరు గాయపడ్డారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన భవనమైన బుర్జ్ అల్ అరబ్‌ను డ్రోన్ శకలాలు తాకడంతో స్వల్పంగా దెబ్బతింది. ముందు జాగ్రత్తగా బుర్జ్ ఖలీఫా, బుర్జ్ అల్ అరబ్‌లను అధికారులు ఖాళీ చేయించారు. అత్యవసర పరిస్థితుల కోసం 1200 పడకల రషీద్ ఆస్పత్రిని సిద్ధం చేశారు. ప్రజలను ఇళ్లలోనే ఉండాలని ప్రభుత్వం సూచించింది.

### రంగంలోకి హిజ్బుల్లా..

ఇజ్రాయెల్ బలగాలు లెబనాన్ రాజధాని బీరూట్‌పైనా విరుచుకుపడ్డాయి. దాదాపు 50 గ్రామాల ప్రజలను ఖాళీ చేయాలని హెచ్చరించాయి. దీనికి ప్రతిగా లెబనాన్ మిలిటెంట్ సంస్థ హిజ్బుల్లా ఇజ్రాయెల్‌పైకి క్షిపణులను ప్రయోగించింది. 2024లో అమెరికా మధ్యవర్తిత్వంతో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత, ఏడాదికి పైగా విరామం అనంతరం హిజ్బుల్లా మళ్లీ ఇజ్రాయెల్‌పై దాడులు చేయడం ఇదే తొలిసారి. బీరూట్‌లో వేలాది మంది ఖమేనీకి నివాళులర్పించారు.

### భారత్‌పై ప్రభావం.. విమానాల రద్దు

పశ్చిమాసియా యుద్ధ ప్రభావం భారత విమానయాన రంగంపై తీవ్రంగా పడింది. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (శంషాబాద్) నుంచి మిడిల్ ఈస్ట్‌కు వెళ్లాల్సిన విమానాలు రద్దయ్యాయి. దోహా, అబుదాబి, జెడ్డా, కువైట్, దుబాయ్, మస్కట్, మదీనా వెళ్లే 22 బయలుదేరే విమానాలు, అక్కడి నుంచి రావాల్సిన మరో 22 విమానాలు.. మొత్తం 44 సర్వీసులను ఎయిర్ ఇండియా, ఇండిగో, ఎమిరేట్స్, కతార్ ఎయిర్‌వేస్ నిలిపివేశాయి. దీంతో విమానాశ్రయం వెలవెలబోయింది. మిడిల్ ఈస్ట్ దేశాలకు ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని విమానయాన నియంత్రణ సంస్థ డీజీసీఏ (డీజీసీఏ) ప్రయాణికులకు కీలక సూచనలు జారీ చేసింది. ఎప్పటికప్పుడు ఎయిర్‌లైన్స్ వెబ్‌సైట్లలో స్టేటస్ చెక్ చేసుకోవాలని సూచించింది

### దాడిలో గాయపడ్డ ఖమేనీ భార్య మృతి

అమెరికా మద్దతుతో ఇజ్రాయెల్ గత శనివారం తొలిసారి టెహ్రాన్‌పై జరిపిన దాడుల్లో తీవ్రంగా గాయపడిన ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ భార్య మన్సూరే ఖోజాస్తే సోమవారం నాడు మరణించినట్టు ఆదేశ అధికారిక వార్తా సంస్థ తెలిపింది. ఖమేనీ నివాసంపై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇప్పటికే ఖమేనీతో పాటు ఆయన కుమార్తె, అల్లుడు, మనుమరాలు మృతి చెందారు. ఖమేనీ మృతితో ఇప్పటికే ఉద్రిక్తతలు చోటుచేసుకోగా, తాజాగా మన్సూరే ఖోజాస్తే కూడా మ-రణించడంతో టెహ్రాన్ నాయకత్వంపై ఒత్తిడి పెరిగి ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యే అవకాశాలున్నాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. సామ్రాజ్యవాద శక్తుల దాడులను భీకరంగా తిప్పికొడతామని ఇప్పటికే ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్జీసీ) ప్రకటించింది.

# పశ్చిమాసియా ఉద్రిక్తతలపై ప్రధాని మోదీ ఆరా

- అరబ్ దేశాల అధినేతలతో ఫోన్ లో సంభాషణ
- భారతీయుల భద్రతపై కీలక చర్చలు
- ఢిల్లీలో భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ అత్యవసర భేటీ

**న్యూఢిల్లీ, మార్చి 2:** ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సైనిక చర్య, ఇందుకు ప్రతిగా ఇరాన్ జరుపుతున్న దాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ క్షిపణులు, డ్రోన్ దాడులతో విరుచుకుపడుతుండటం పరిస్థితిని మరింత తీవ్రం చేస్తోంది. ఈ నేపథ్యంలో సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్ మహమ్మద్ బిన్ సల్మాన్ అల్ సౌద్, బహ్రెయిన్ రాజు హమద్ బిన్ ఇసా అల్ ఖలీఫాలకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారం ఫోన్ చేశారు. ఇరువురు నేతలతో సంభాషణల్లో సౌదీ అరేబియా, బహ్రెయిన్‌పై ఇరాన్ జరుపుతున్న దాడులను మోదీ ఖండించారు. రెండు దేశాల్లోని భారతీయుల భద్రతపై ఆరా తీశారు.

### నెతన్యాహుతో మాట్లాడిన మోదీ

దీనికి ముందు పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో మోదీ ఫోన్ లో మాట్లాడారు. తాజా ఉద్రిక్తతలపై ఆందోళన వ్యక్తం చేశారు. పౌరుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఘర్షణలను సాధ్యమైనంత త్వరగా ముగించాల్సిన అవసరాన్ని పునరుద్ఘాటించారు. సంభాషణకు సంబంధించి ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా కీలక విషయాలను పంచుకున్నారు. యూఏఈ అధ్యక్షుడిని తన 'సోదరుడు' అని సంబోధిస్తూ, అక్కడ జరిగిన దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ముఖ్యంగా యూఏఈలో నివసిస్తున్న భారతీయ సమాజం భద్రత పట్ల ఆ దేశం చూపుతున్న శ్రద్ధకు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఉద్రిక్తతలను తగ్గించి, శాంతియుత వాతావరణాన్ని పునరుద్ధరించడానికి భారత్ పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన పేర్కొన్నారు.

### అత్యవసరంగా భేటీ అయిన క్యాబినెట్ కమిటీ

అంతకుముందు ప్రధాని మోదీ అధ్యక్షతన న్యూఢిల్లీలో భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ అత్యవసరంగా భేటీ అయ్యింది. ఆదివారం రాత్రి జరిగిన ఈ సమావేశంలో పశ్చిమాసియాలో ఘర్షణల వల్ల తలెత్తిన పరిణామాలు, ఆయా దేశాల్లో చిక్కుకుపోయిన భారతీయుల భద్రతపై ప్రధానంగా చర్చించారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మరణం తర్వాత చోటుచేసుకుంటున్న పరిణామాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా విశ్లేషించారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల వల్ల ప్రపంచవ్యాప్తంగా తలెత్తే రాజకీయ, ఆర్థిక సవాళ్లను ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన వ్యూహాత్మక



నిర్ణయాలపై ఈ కమిటీ కసరత్తు చేసింది. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, ఎస్. జైశంకర్, నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు. దేశ భద్రతకు సంబంధించి అత్యున్నత నిర్ణయాలు తీసుకునే ఈ కమిటీ, ప్రస్తుత పరిస్థితుల్లో భారత్ అనుసరించాల్సిన విదేశాంగ విధానం,

నేటి సాక్షి TGTEL/25/A1737 | NETI SAKSHI
కరీంనగర్
మంగళవారం 03 మార్చి 2026

# వేంపెంట గ్రామ బాధితురాలికి సహాయ నిధి చెక్కును పంపిణీ

**ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ**



**నేటి సాక్షి పాములపాడు:** పాములపాడు మండలంలోనివేంపెంట గ్రామానికి చెందిన నల్లి పెద్ద సుబ్బమ్మకి సంబంధించిన 1,22,228/- రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త.జయసూర్య మరియు వేంపెంట మాజీ సర్పంచ్ టేకూరి రామసుబ్బమ్మలు పంపిణీ చేశారు. నాకు సహకారం అందించి, నాకుతోడుగా ఉన్నందుకు వేంపెంట మాజీ సర్పంచ్ టేకూరి. రామసుబ్బమ్మకి మరియు సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి. నాగేశ్వరావులకు పెద్దసుబ్బమ్మ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బోనపల్లె సత్యరాజు, బూత్ కన్వీనర్ బోనపల్లె వినయ్ కుమార్,బొమ్మ రాజేష్, టేకూరి శ్రీనివాసులు,వేమా రెడ్డి,రమేష్ రెడ్డి,పెద్ద రాజయ్య, యువరాజు, భాస్కర్, నెంబర్ లక్ష్మన్న, ప్రసాద్, హుస్సైనయ్య, నందికొట్కూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్, మండల కన్వీనర్ మాండ్ర. సురేంద్రనాథ్ రెడ్డి, మండల నాయకులు మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షుడు షేక్. కరీం భాషా, భానుముక్కల బండ్లమూరి. వెంకటేశ్వరరావు, బండ్లమూరి. మహేష్, కృష్ణ, ఎర్ర గూడూరు హరినాధ రెడ్డి, మద్దూరు తిమ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**నేటి సాక్షి, నారాయణపేట,(ఇమామ్ సాబ్ ):** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రానికి చెందిన కురువ ఎల్లప్ప గారి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ రూ,60000 రూపాయలు చెక్ ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు చిట్టెం మాధవ రెడ్డి, అలాగే ధన్వాడ ఉపసర్పంచ్ నర్సింహులు చేతుల మీదుగా చెక్కును అందుకోవడం జరిగింది.

# సిరిసిల్ల కలెక్టరేట్ వద్ద మున్సిపల్ కార్మికుల 'గర్జన'



**నేటి సాక్షి,రాజన్న సిరిసిల్ల (శివకుమార్ ):** మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26,000 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్ (రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ) ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై గళమెత్తారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనంగా నెలకు 26,000 రూపాయలు వెంటనే అమలు చేయాలి. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలి. 60 ఏళ్లు నిండిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు, అలాగే విధి నిర్వహణలో మరణించిన కార్మికుల పిల్లలకు ఉద్యోగ అవకాశం కల్పించాలి. కార్మికులకు ఏడాదికి 15 రోజుల ప్రత్యేక సెలవులు మంజూరు చేయాలి. PFESI క్లైములను తక్షణమే పరిష్కరించి, కార్మికులకు భరోసా కల్పించాలి.ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర కోశాధికారి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం అశోక్, CITU జిల్లా ఆఫీస్ బేరర్ గీత బిక్షపతి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కాసర్ల శంకర్ మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (AO) గారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్మికులు మరియు యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగిరిగుంటలో అగ్నిప్రమాదం

**రూ 20 వేలు ఆస్తి నష్టం**




**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** చౌడేపల్లి మండలంలోని ఆమీని గుంట పంచాయతీ సంబంధించిన అగ్నిప్రమాదంలో రూ 20 వేలు ఆస్తి నష్టం జరిగిందని, పుంగనూరు అభిమాపక అధికారి సుబ్బరాజు తెలిపారు. ఆయన కథనం మేరకు... సింగగిరి గుట్టకు సమీపంలో ఎం ప్రకాష్ కు చెందిన టమోటా చెట్లపై నాటే కట్టెలు పొలం వద్ద ఉన్నాయి అందులో నుంచి మంటలు చెలరేకడంతో చుట్టుపక్కల వారు. ఆర్పే ప్రయత్నం చేశారు, సమాచారం అందుకున్న పుంగనూరు అగ్నిమాపక సిబ్బంది తరలివచ్చి మంటలను పూర్తిగా అదుపు చేశారు, ఈ మంటలలో కట్టెలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి జుట్టు తిరిగిన వ్యక్తులు ధూమపానం సేవించి మండుతున్న ముక్కలు పడేయడం వల్లనే ఈ ప్రమాదం సంభవించిందని సుబ్బరాజు వివరించారు.

# బీటీ రోడ్డు పనులు మరమ్మత్తుల పనులు చేపట్టాలి

- అధ్వానంగా మారిన మరికల్-పూసలపాడు బీటీ రోడ్డు పనులు....
- మరికల్ - పూసలపాడు బీటీ రోడ్డు గుంతలను పరిశీలన.....
- బిఆర్ఎస్ పార్టీ మరికల్ మండల అధ్యక్షుడు లంబడి తిరుపతయ్య......

**నేటి సాక్షి నారాయణపేట,(ఇమామ్ సాబ్ ):** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండలం పరిధిలోని మరికల్ గ్రామం నుండి పల్లె గడ్డ, పూసల్పాడు, మాధవరం గ్రామాలకు వెళ్లే బీటీ రోడ్డు రహదారులు గుంతల మాయమై అద్వానంగా మారాయని మరికల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లంబడి తిరుపతయ్య విమర్శించారు. సోమవారం మరికల్ మండల కేంద్రంలోని పల్లె గడ్డ, పూసల్పాడు, మాధవరం గ్రామాలకు వెళ్లే బీటీ రోడ్డు రహదారులను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ గ్రామాలకు వెళ్లే విపరీతంగా రాకపోకలు కొనసాగుతున్నాయన్నారు. దీంతో బీటీ రోడ్డు మారాయని ఆయన వివరించారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి ఇట్టి బీటీ రోడ్డు పనులను మరమ్మత్తులు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల నిర్లక్ష్యంగా వహిస్తే పిటి రోడ్డు పనులు మరమ్మత్తులు చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి,



మోహన్, ఆంజనేయులు, వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రమైన పాములపాడులో అరకు కాఫీ



**ఎగ్ కార్ట్ క్యాంటీన్లను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**నేటి సాక్షిపాములపాడు:** మండల కేంద్రమైన పాములపాడులో ఈరోజు మార్చి-1వ తేదీన ఉదయం 09:00 గంటలకు నందికొట్కూరు నియోజవర్గం శాసనసభ్యులు గిత్త.జయసూర్య, మన నంద్యాలజిల్లా డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై.బి.శ్రీధర్ రెడ్డిల ఆధ్వర్యంలో పీఎంఎఫ్ఎంఈ ద్వారా లబ్ధిదారులు సి.సావిత్రమ్మ , భర్త ఆంధ్ర ప్రగతి రైతు సేవా సహకార పరపతి సంఘం చైర్మన్ సి.గోవిందుల """ అరకు కాఫీ (హోటల్) క్యాంటీన్""" ను మరియు """ లబ్ధిదారులు జి.రూపాబాయి, భర్త పరమేశ్వర రావుల ఎగ్ కార్ట్ క్యాంటీన్లను రిబ్బన్ కటింగ్ చేసి, ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, టిడిపి సీనియర్ నాయకుడు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి తదితర వక్తలు మాట్లాడుతూ ఈ క్యాంటీన్లో మన అరకులోయ ప్రాంతాల్లో రైతులు పండించిన స్వచ్ఛమైన కాఫీ గింజలతో, తేయాకుతో రకరకాల కాఫీలు, టీలు తయారుచేసి ఇస్తారన్నారు. మరియు టీ, కాఫీ పొడి ప్యాకెట్లు, ఐస్ క్రీములు, తదితర వాటిని విక్రయించడం కూడా జరుగుతుందన్నారు. అదేవిధంగా ఎగ్ కార్ట్ పాయింట్లు రకరకాల ఫ్రైలు, చపాతీలు తయారు చేసి ఇవ్వడం జరుగుతుందన్నారు. నిత్యజీవితంలో మనిషి ప్రతిరోజు ఎన్నో బాధలతో, ఎంతో టెన్షన్తో, రకరకాల ఆలోచనలతో ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారని, కనుక అందరూ కాసేపు ఈ అరకు కాఫీ కేఫ్ లో కూర్చొని రిలాక్స్ గా తాగి ప్రశాంతతను, మంచి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ & కన్వీనర్ మాండ్ర.సురేంద్ర నాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం. ప్రసాద్ రెడ్డి, పాములపాడు మండల కన్వీనర్ జి.రవీంద్రనాథ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి జి.హరిప్రసాద్ యాదవ్, తెలుగు యువత మండల అధ్యక్షుడు షేక్.కరీం బాషా, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కంభం.మోహన్ గౌడ్, పాములపాడు మండల టిడిపి నాయకులు తిమ్మా రెడ్డి, భానుముక్కల బండ్లమూరి వెంకటేశ్వరరావు, బండ్లమూరి మహేష్, కృష్ణ, వెంకటేశ్వర రెడ్డి, సురేష్, నాయిని.మధు, నాయిని ఉపేంద్ర, పూసల కృష్ణ, ప్రసాద్, హరినాథ్ రెడ్డి, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ మెంబర్ లింగాల నాగరాజు, జిల్లా డి.పి.ఎమ్ యాంకర్ పర్సన్ సురేష్, జూటూరు హాఫీస్, ఆదిరెడ్డి, బానుముక్కల బల్లమూరి చంద్రశేఖర్, పాములపాడు ఎం.రాజశేఖర్, గ్రామ సంఘం ప్రతినిధులు భూమా రాములమ్మ , ప్రాజెక్టు సిబ్బంది సీసీలు ఎం.నాగన్న, వి.కృష్ణారెడ్డి, జి.వెంకటరాముడు మరియు వివోఏలు, పోలీస్ సిబ్బంది, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ముఖ్యమంత్రి సహాయనిధి.. పేద ప్రజలకు ఒక వరం.




**ఎమ్మెల్యే. గీత. జయసూర్య**

**నేటి సాక్షి జూపాడుబంగ్లా:**నందికొట్కూరు నియోజకవర్గం జూపాడుబంగ్లా మండలం తంగెడంచ గ్రామంలో ముఖ్య మంత్రి సహాయనిధి కార్యక్రమం భాగంగా తంగేడంచ సర్పంచ్.కరుణాకర్ రెడ్డి , మరియు జూపాడుబంగ్లా ఎంపిడిఓ.గోపీకృష్ణ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ జరిగింది.ఈ కార్యక్రమం నికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే.గిత్త.జయసూర్య హాజరయ్యారు.ఎంపిడిఓ గోపికృష్ణ.స్వాగతం పలికారు తరువాత గ్రామ స్వర్ణ సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి లక్ష్మణస్వామి బొక్కే ఇచ్చి మరియూ టీడీపీ గ్రామ నాయకులు పెద్దలు పూలమాలలతో శాలువాలతో సన్మానించారు.మరియు తంగేడంచ గ్రామానికి చెందిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ద్వారా లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను వారి ఇంటికి వెళ్లి కూటమి నాయకులతో కలిసి పంపిణీ చేసిన శాసనసభ్యులు గిత్త జయసూర్య మాట్లాడుతూ. మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మన రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలకు ఆరోగ్యం పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని వారికి తగిన విధంగా వైద్య సేవలకు మరియు ఆర్థికంగా భరోసా ఇచ్చేందుకు తీసుకురావడం జరిగింది. కాబట్టి మన ప్రభుత్వం పేదల పాలిట, పేదల ఆరోగ్యం బాగుండాలని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి సహాయనిధి పథకం అందరికీ అందుబాటులో ఉండేలా అందరూ ఆరోగ్యంగా సుఖసంతోషాలతో ఉండాలన్న ది కూటమి ప్రభుత్వం లక్ష్యం అని ఎమ్మెల్యే గిత్త తెలపడం అయినది. లబ్ధిదారుల వివరాలుతంగడంచ గ్రామానికి చెందిన కొమ్ము వెంకట రవణమ్మ కి 64498/- రూపాయలు మరియు 2. తపేట సురేఖ 26084/- రూపాయలు మరియు 3. గంగోంద చిన్న నాగన్న 101365/- రూపాయలు ఈ కార్యక్రమంలో: మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, కన్వీనర్లు మోహన్ రెడ్డి, రమేష్ రెడ్డి, వ్యవసాయ సహకార ఛైర్మన్, పిక్కిలి.శ్రీనివాసులు, సింగిల్ విండో చైర్మన్.వెంకటేశ్వర్లు, మరియు తంగెడచ గ్రామ సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి లక్ష్మణస్వామి, వెల్ఫేర్ అసిస్టెంట్.సాయి కిరణ్, హెల్త్ సెక్రటరీ వి. శ్వేత, డిజిటల్ అసిస్టెంట్, మంజుల, ఫీచర్ అసిస్టెంట్, హనోకు, సర్వేయర్ తరుణ్, ఆశలు శ్యామలమ్మ రాములమ్మ మండల నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొనడం జరిగినది.

# నేటి నుండి నాగులమ్మ మహా జాతరలి

- ఆదివాసీ పూజారులు వడ్డే లతో ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజలు
- శ్రీ నాగులమ్మ తల్లిని తర తరాలుగా ప్రకృతి దేవత గా ఆరాధిస్తున్న ఆదివాసీ పూజారులు
- కార్యక్రమాలను వెల్లడించిన బాడిశ రామకృష్ణ స్వామి

**నేటిసాక్షి, మంగపేట :** ములుగు జిల్లా మంగపేట మండలంలో వాగొడ్డుగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల లక్ష్మీనర్సాపూర్ గ్రామంలో శ్రీ నాగులమ్మ మహా జాతర ఐదు రోజుల పాటు గిరిజన ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించ నున్నారు .ప్రతి రెండేళ్ల కోసారి పాల్గుణ శుద్ధ పౌర్ణమి వారంలో జాతర నిర్వహించడం ఎన్నో ఏళ్లుగా ఆనవాయితీగా వస్తుంది పూజ కార్యక్రమ వివరాలను నాగులమ్మ మహా జాతర ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామీజీ తెలియ జేసారు మార్చ్ 3న మండె మెలుగుట కార్యక్రమంతో జాతర ప్రారంభమై 4న బుధవారం శ్రీ నాగులమ్మ అమ్మవారిని గండోర్రె గుట్ట వద్ద ఆదివాసీ పూజారులు ప్రత్యేక పూజలు చేస్తారు అదే సమయంలో యెర్రెట్టల గుట్ట వద్ద సడాలమ్మకు పూజలు చేసి నాగులమ్మ సడాలమ్మ అమ్మవార్లను రమణక్క పేట దగ్గర వున్న గోదావరి నది వద్ద పుణ్య స్నానాలు చేపించి నాగులమ్మ ఆలయం వద్దకు తీసుకు వచ్చి ప్రతిష్టిస్తారు 5న నిండు జాతర జరుగుతుంది అందులో భాగంగా సాయంత్రం 3 గంటలకు రాజుపేట సెంటర్ నందు పాలమాకు వొర్రె నుండి తీసుకువచ్చిన కంక వనం(వనదేవత) కు శ్రీ నాగులమ్మ అమ్మవారికి ఎదురుకోలు కార్యక్రమాన్ని నిర్వహిస్తారు రాత్రి 12:05 నిమిషాలకు శ్రీ నాగులమ్మ అమ్మవారికి పగిడిద్ద రాజులకు కళ్యాణాన్ని యాశాస్త్రోక్తం గా గిరిజన ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా నిర్వహిస్తారు జాతర లో ముఖ్య ఘట్టం అగ్నిగుండాల కార్యక్రమం తెల్ల వారు జామున 3 గంటల సమయంలో నాగులమ్మ తల్లి ఉపాసకులు బాడిశ రామకృష్ణ స్వామి లోక కళ్యాణం కోసం అగ్ని గుండాలలో నడవడం జరుగుతుంది 6న అమ్మవారికి భక్తులు మొక్కులు చెల్లించుట జరుగుతుందని మార్చి 7 న అమ్మవార్లు తిరిగి వనప్రవేశం చేయడం జాతర ముగుస్తుందనీ శ్రీ నాగులమ్మ ఆలయ ప్రధాన పూజారి బాడిష రామకృష్ణ తెలిపారు.





# వికసిత్ భారత్ జి రామ్ జి ఉపాధి హామీ





- నూతన సంకల్పం అవగాహన పోస్టర్లను విడుదల చేసిన ఎంపీడీవో-
- ఎం.చంద్రశేఖర్, ఏపీవో-బి.జయంతి

**నేటి సాక్షి పాములపాడు:** పాములపాడు లోని, మండలం ప్రజా పరిషత్ కార్యాలయం దగ్గర ఏపీఓ-బి.జయంతి ఆధ్వర్యంలో వికసిత్ భారత్ జి రామ్ జి గ్రామీణాభివృద్ధికి నూతన సంకల్పం ఉపాధికి కొత్త హామీ పథకం అవగాహన పోస్టర్లను ఎంపీడీవో యన్.చంద్రశేఖర్, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు రాయపాటి మురళీమోహన్, ఫీల్డ్ అసిస్టెంట్జె.లింగస్వామి, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కే.అంకన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రేమ రాజు, మహిళా సంఘాల నాయకులతో, ఉపాధి హామీ శ్రామికులతో అవగాహన పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్, ఏపీవో- బి.జయంతి, బిజెపి మండల అధ్యక్షుడు రాయపాటి మురళీమోహన్ లు అవగాహన కల్పిస్తూ వికసిత్ భారత్-జి రామ్ జీ ఉపాధి హామీ పథకంలో శ్రామికులకు 125 రోజుల పని, పని కల్పించని ఎడల నిరుద్యోగ భృతి కోసం మెరుగైన ఏర్పాటు, సమయానికి కూలి చెల్లింపు, ఆలస్యమైతే చెల్లింపులకు పరిహారము కల్పించడం జరుగుతుందన్నారు. పనుల గుర్తింపు కోసం గ్రామ సభ ద్వారా వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు. వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికలో అన్ని పథకాలు అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో శక్తివంతంగా, మెరుగైన ఉపాధి హామీతో, దృఢమైన నిబద్ధతతో, సవర్ధ పాలన అదే వికసిత్ భారత్ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పొదుపు మహిళా సంఘాల నాయకులు, ఉపాధి హామీ శ్రామికులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

# 'మా బిడ్డ నవ్వు మళ్లీ చూడాలి"

- డయాలిసిస్‌తో జీవన పోరాటం.. కొత్త జీవితం కోసం ఎదురుచూస్తున్న చిన్నారి
- "మా బిడ్డను కాపాడండి" కిడ్నీ, లివర్ వ్యాధితో ప్రాణాలతో పోరాడుతున్న చిన్నారికి దాతల కోసం తల్లిదండ్రుల కన్నీటి విజ్ఞప్తి



**నేటి సాక్షి గజ్వేల్ :** తల్లిదండ్రులకు పిల్లలు ప్రాణాల కంటే ఎక్కువ. అలాంటి తమ చిన్న కుమారుడు ప్రాణాలతో పోరాడుతుంటే చూస్తూ కూడా ఏమీ చేయలేని పరిస్థితిలో సిద్ధిపేట జిల్లా గజ్వేల్ మండలం గిరిపల్లి గ్రామానికి చెందిన స్వామి-కవిత దంపతులు కన్నీరు మున్నీరవుతున్నారు. చిన్న వయస్సులోనే వారి చిన్న కుమారుడికి కిడ్నీ మరియు లివర్ తీవ్రంగా దెబ్బతినడంతో జీవితం అర్ధాంతరంగా ఆగిపోతుందేమో అన్న భయంతో కుటుంబం రోజూ ఆవేదనలో గడుపుతోంది. గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల తలుపులు తట్టుకుంటూ తమ బిడ్డ బతికిపోవాలని ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం వారానికి మూడు రోజుల పాటు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో డయాలిసిస్ చేయిస్తున్నారు. ప్రతి సారి డయాలిసిస్ జరుగుతున్నప్పుడు తల్లిదండ్రుల గుండెల్లో భయం, ఆశ కలిసి మెలిసి కన్నీళ్లుగా మారుతోంది. వైద్యుల మాటలు మాత్రం మరింత భారంగా మారాయి బాలుడు బతికే అవకాశం ఉండాలంటే కిడ్నీ, లివర్ మార్పిడి చికిత్సలు అవసరమని, అందుకు సుమారు రూ.45 లక్షలు ఖర్చవుతాయని చెప్పారు. తమ బిడ్డ కోసం స్వామి-కవిత దంపతులు ఇప్పటికే తమ రెండు ఎకరాల వ్యవసాయ భూమిని అమ్మేశారు. ఇప్పుడు వారి చేతిలో మిగిలింది కేవలం నివసిస్తున్న ఇల్లు మాత్రమే "డబ్బు లేక మా బిడ్డను కోల్పోవాలా?" అనే ప్రశ్న వారిని ప్రతి రోజు వేధిస్తోంది. రోజురోజుకు బాలుడి ఆరోగ్యం



క్షీణిస్తున్న నేపథ్యంలో, తమ కుమారుడిని కాపాడేందుకు ప్రభుత్వం గానీ, దాతలు గానీ ముందుకు రావాలని వారు చేతులు జోడించి వేడుకుంటున్నారు. "మా బిడ్డకు మరో జీవితం ఇవ్వండి అతను కూడా ఇతర పిల్లల్లా నవ్వుతూ జీవించాలి" అంటూ తల్లిదండ్రులు కన్నీటి పర్యంతంగా విజ్ఞప్తి చేస్తున్నారు. మనసున్న ప్రతి ఒక్కరూ స్పందించి ఈ చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు సహాయం చేయాలని కుటుంబం ఆశతో ఎదురు చూస్తోంది.

# అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ సమస్యలను పరిష్కరించాలి




- చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లి, ధర్నాలో పాల్గొన్న పాములపాడు మండల అంగన్వాడీలు

**నేటి సాక్షి పాములపాడు:** అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పాములపాడు మండలం నుండి ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు బి.శివలక్ష్మి ఆధ్వర్యంలో చలో విజయవాడ ధర్నా కార్యక్రమానికి బయలుదేరి వెళ్లి, పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు బి.శివలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లకు 26 వేల రూపాయల జీతం పెంచాలని, హెల్పర్స్ కూడా జీతం పెంచాలని, గ్రాట్యువిటీ అమలు చేయాలని, ప్రభుత్వ ఉపాధ్యాయుల మాదిరిగానే మాకు కూడా రెండు నెలల వేసవి సెలవులు ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో పాములపాడు మండల అంగన్వాడీ వర్కర్లు జ్యోతి కుమారి, తులసమ్మ, శ్రీలత, రమాదేవి, నాగమ్మ, స్వర్ణకుమారి, సరస్వతి, పుష్ప, సరోజ, లక్ష్మీదేవి, దానమ్మ, హెల్పర్లు కృష్ణవేణి, పద్మావతి, రాజేశ్వరి, నాగమణి, మణి కవిత, మరియు పాములపాడు సెక్టార్ లోని అంగన్వాడీ వర్కర్లు హెల్పర్స్ అందరూ పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# నవపేట్‌లో 30 అడుగుల భారతీయ జనతా జెండా ఆవిష్కరణ.

## చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి

**నేటి సాక్షి వికారాబాద్ , నవాబ్ పేట్:** వికారాబాద్ జిల్లా నవపేట్ మండల కేంద్రం లో 30 అడుగుల భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ రత్నం ముఖ్య అతిథులుగా హాజరై తొలుత ఎల్లకొండ జాతర లో భాగంగా శ్రీ పార్వతి పరమేశ్వర రావు దర్శనం చేసుకొని తదానంతరం రాలీగా మండల కేంద్రానికి వచ్చి జెండాను ఎగరవేసి రాబోవు ఎన్నికలలో బిజెపి సత్తా చాటాలని, సిద్ధాంతాలతో పాటు రాజ్యాధికారం కూడా ప్రవరాజ్య స్థాపనకు ఎంతగానో తోడ్పడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ సెల్ కో కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి శ్రీధర్ జిల్లా నాయకులు జగన్ గాలయ్య సర్పంచులు శేఖర్, మల్లేశం, చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, భీమ్ రెడ్డి రత్నం ఉపసర్పంచులు రాజశేఖర్ రెడ్డి ధీరత్ రెడ్డి అర్జున్ సీనియర్ నాయకులు కళ్యాణ్ రావు మల్లేశం రమేష్ మాణిక్యం రామ్ రెడ్డి పద్మారావు మాజీ సర్పంచులు జైపాల్ రెడ్డి గోపాల్ గౌడ్ రామచంద్రయ్య అశోక్ యువ



నాయకులు శ్రీహరి శివ నందకిషోర్ గౌడ్ శ్రీకాంత్ పరమేష్, దళిత మోర్చా నాయకులు శ్రీనివాస్ లక్ష్మణ్ ఓ బి సి మోర్చా నాయకులు శివ ముఖ్యమైన నాయకులు కార్యకర్తలు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి మెప్పు కోసమే

## ఆకునూరి మురళి పని చేస్తున్నారు

### బీఆర్ఎస్ నేతల ఆరోపణ సిరిసిల్ల రవి గౌడ్ ఆగ్రహం




**నేటి సాక్షి,రాజన్న సిరిసిల్ల (శివకుమార్ ):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెప్పుకోసమే విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి పనిచేస్తున్నారని ఆరోపించారు. ఇది కేవలం పరిపాలనా నిర్ణయం కాదని, స్పష్టమైన రాజకీయ ప్రతీకార చర్య కంచర్ల రవి గౌడ్ మండిపడ్డారు. సోమవారం సిరిసిల్ల తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవిగౌడ్ మాట్లాడారు.తెలంగాణ విద్యారంగాన్ని స్వర్ణయుగంగా మలిచిన మహానాయకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు పై కక్షతోనే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగంపై దాడి చేస్తోందని విమర్శించారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలనే రాజకీయ కుట్రలో భాగంగానే గురుకులాలు, విశ్వవిద్యాలయాలు, ఇతర విద్యాసంస్థలపై అనవసర వివాదాలు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. పేద, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకొచ్చిన సంస్కరణలను బలహీనపరచడం వెనుక స్పష్టమైన రాజకీయ కోణం ఉందని తెలిపారు. ఇది అభివృద్ధి వ్యతిరేక దృక్పథమే కాకుండా, సామాజిక న్యాయానికి వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయమని తీవ్రంగా ఖండించారు.


# కాంగ్రెస్ వాదులకు దేవపంగు దాసు స్ఫూర్తిదాయకం



**నేటి సాక్షి కోదాడ (అనంతగిరి):** కాంగ్రెస్ వాదులకు దేవపంగు దాసు స్ఫూర్తిదాయకమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముసుకు శ్రీనివాసరెడ్డి అన్నారు.మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో ఇటీవల చనిపోయిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేవపంగు దాసు దశదిన కర్మలో పాల్గొని దాసు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు.భవిష్యత్ తరాలకు దాసు స్ఫూర్తిదాయకంగా నిలిచిపోతారని పేర్కొన్నారు.పార్టీపై మమకారంతో జీవిత కాలం కాంగ్రెస్ కండువా భుజాన వేసుకుని నికసైన కాంగ్రెస్ వాదిగా జీవించాడని అన్నారు.అవసరాల కోసం పార్టీలు మారుతున్న నేటి కాలంలో పేద వాడిగా ఉన్నప్పటికీ పార్టీకి అనేక సేవలు చేశాడని కొనియాడారు.ప్రతి కార్యకర్త దాసు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని పార్టీకి కట్టుబడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డా.కోటేశ్వరరావు,చిలకమూడి శ్రీనివాసరావు,బోడపూడి లక్ష్మీనారాయణ,రామినేని శ్రీను,కీత లక్ష్మీనారాయణ,మీసాల రాజేష్,మీసాల నరేష్,బచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం మహాదానం

## ములుగు జిల్లా బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి



**నేటిసాక్షి,ములుగు (ప్రతినిధి):** ములుగు జిల్లా ప్రగల్లపల్లి గ్రామంలో మదర్ తెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంను భారత రాష్ట్ర సమితి ములుగు జిల్లా నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ప్రారంభించారు అనంతరం ఈ సందర్భంగా నాగ జ్యోతి మాట్లాడుతూ అమ్మ జన్మనిస్తుంది రక్తదానం పునర్జన్మనిస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రగల్లపల్లి గ్రామస్థులు ట్రస్ట్ సభ్యులు దాతలు నాయకులు పాల్గొన్నారు.

# రాహుల్‌ని ప్రధాని చేయడమే లక్ష్యం

## సీఎం రేవంత్ రెడ్డి.



**నేటి సాక్షి వికారాబాద్ :** లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యమని తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశం కోసం రాహుల్ ప్రధాని కావాలని ఆయన ఆకాంక్షించారు. వికారాబాద్ వేదికగా తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణా ముగింపు సమావేశం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీతోపాటు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా జీవితంలో తానెప్పుడూ పైరవీలు చేయలేదన్నారు. గతంలో ప్రజాసమస్యలపై గళం విప్పిన తనపై కేసులు నమోదు చేశారని గుర్తు చేసుకున్నారు. ఆదివారం సైతం తాను కోర్టుకు వెళ్లినట్లు చెప్పుకొచ్చారు. ఈ 19 ఏళ్లలో జడ్పీటీసీ నుంచి తాను సీఎం అయ్యానని గుర్తు చేసుకున్నారు. ఆ క్రమంలో పార్టీ పదవులు సైతం నిర్వహించానని చెప్పారు. ఎమ్మెల్యేగా తాను మంచి అనుభవం పొందానన్నారు..

TGTEL/25/A1737 | NETI SAKSHI




# చాలాసార్లు చెప్పాను

## బౌలింగ్ ఎక్కడ చేయాలో తెలియదు..

## అల్లుడు షాహీన్‌పై షాహిద్ అఫ్రిదీ ఆగ్రహం

పాకిస్తాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిదీ తన అల్లుడు, స్టార్ పేసర్ షాహీన్ షాహ్ అఫ్రిదీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టీ20 వరల్డ్ కప్ 2026లో పాకిస్తాన్ టీమ్ నిరాశపరిచిన ప్రదర్శన, ముఖ్యంగా షాహీన్ బౌలింగ్‌లో పేలవమైన ప్రదర్శణ కారణంగా షాహిద్ అఫ్రిదీ ఈ విధంగా భావోద్వేగంతో మాట్లాడారు. టీవీ షోలో మాట్లాడుతూ, షాహిద్ అఫ్రిదీ షాహీన్ గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. "షాహీన్ ఇంత కాలంగా ఆడుతున్నాడు, కానీ అతనికి ఎక్కడ బౌలింగ్ చేయాలో తెలియదు. చివరి ఓవర్లలో ఏ లైన్, లెంగ్త్ ఉపయోగించాలో కూడా అర్థం చేసుకోలేదు. నేను అతనికి చాలాసార్లు చెప్పాను, కానీ అతను మళ్లీ మళ్లీ అదే తప్పులు చేస్తున్నాడు," అని అఫ్రిదీ అన్నారు.

పాకిస్తాన్ సూపర్ ఎయిట్స్ దశలో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో షాహీన్ బౌలింగ్ ఎంపికలు, ఫీల్డ్ సెట్టింగ్స్‌పై కూడా ఆయన తీవ్ర విమర్శలు చేశారు. "రైట్ హ్యాండర్ బ్యాట్స్‌మన్ ఆడుతుంటే రౌండ్ ది వికెట్ బౌలింగ్ చేయకూడదు. అలా చేస్తే ఇన్‌సైడ్ వికెట్‌కు టార్గెట్ చేయాలి. థర్డ్ మ్యాన్, పాయింట్ ఫీల్డర్లు అప్‌లో ఉంటే ఆఫ్ స్టంప్ బయట బౌలింగ్ చేస్తే ఆసియా పిచ్‌లపై సులభంగా లాబ్ షాట్లు వస్తాయి," అని వివరించారు. టీ20 వరల్డ్ కప్ నుంచి పాకిస్తాన్ క్విట్ అయిన తర్వాత షాహిద్ అఫ్రిదీ ఈ విధంగా ఆగ్రహంతో మాట్లాడటం గమనార్హం. ఇది షాహీన్ బౌలింగ్‌లో పదేపదే వచ్చిన వైఫల్యాలపై ఆయన అసంతృప్తిని సూచిస్తుంది.

గతంలో కూడా భారత్‌తో జరిగిన మ్యాచ్ ఓటమి తర్వాత షాహీన్‌తో పాటు బాబర్ అజామ్, షదాబ్ ఖాన్‌లను డ్రాప్ చేయాలని అఫ్రిదీ సూచించారు. అయితే, గతంలో ఒకసారి షాహీన్‌ను తన ఇ× నుంచి డ్రాప్ చేసి, అతని ఈగోను దెబ్బతీసి గుస్సా పుట్టించాలని ఉద్దేశపూర్వకంగా చేశానని షాహిద్ అఫ్రిదీ చెప్పారు. అది పనిచేసి షాహీన్ మంచి ప్రదర్శన చూపించాడని కూడా పేర్కొన్నారు. కానీ ఈసారి వరల్డ్ కప్ ఎగ్జిట్ తర్వాత మాత్రం ఆయన ఆగ్రహం మరింత తీవ్రంగా ఉంది. పాకిస్తాన్ క్రికెట్‌లో సీనియర్ ఆటగాళ్ల నిలకడలేని ఆటతీరు, టీమ్ ఓటములు కొనసాగుతున్న నేపథ్యంలో షాహిద్ అఫ్రిదీ వ్యాఖ్యలు మరింత చర్చనీయాంశంగా మారాయి.

# శివమ్ దూబే వల్లే గెలిచాం: గంభీర్

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో టీమిండియా సెమీస్‌కు దూసుకెళ్లింది. ఆదివారం కోల్‌కతా వేదికగా జరిగిన డూ ఆర్ డై సూపర్-8 మ్యాచ్‌లో టీమిండియా 5 వికెట్ల తేడాతో వెస్టిండీస్‌ను ఓడించిన సంగతి తెలిసిందే. సంజూ శాంసన్ (50 బంతుల్లో 12 ఫోర్లు, 4 సిక్స్‌లతో 97 నాటౌట్) అసాధారణ బ్యాటింగ్ ప్రదర్శనతో టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు. అయితే సంజూ శాంసన్‌తో పాటు మ్యాచ్ చివర్లో శివమ్ దూబే కొట్టిన రెండు బౌండరీలు కూడా భారత విజయంలో కీలక పాత్ర పోషించాయని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ అభిప్రాయపడ్డాడు. తీవ్ర ఒత్తిడిలో దూబే ఆ రౌండు బౌండరీ కొట్టకపోయి ఉంటే పరిస్థితి మరింత క్లిష్టంగా మారేదని చెప్పాడు. భారత విజయంలో సంజూ ఇన్నింగ్స్ ఎంత పాత్ర పోషించిందో.. శివమ్ దూబే బౌండరీలకు అంతే విలువ ఉందని గంభీర్ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్ అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్న గంభీర్.. శివమ్ దూబే బ్యాటింగ్‌పై ప్రశంసల జల్లు కురిపించాడు. 'మనం కొన్ని ప్రత్యేకమైన సహకారాల గురించి మాట్లాడుకుందాం. శివం దూబే కొట్టిన ఆ రెండు బౌండరీలు.. సంజూ ఆడిన 97 పరుగుల ఇన్నింగ్స్‌తో సమానమని నేను భావిస్తున్నాను. ఇది ఒక టీమ్ గేమ్. కాబట్టి ఆ రెండు బౌండరీలు సంజూ ఇన్నింగ్స్ అంత కీలకం. ఎందుకంటే ఈ మ్యాచ్‌లో భారత్ గెలవకపోయి ఉంటే.. సంజూ ఇన్నింగ్స్ గురించి ఎవరూ మాట్లాడుకునేవాళ్లు కాదు. సంజూ శాంసన్ ఒక అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. కానీ జట్టు గెలవడానికి ఇలాంటి చిన్న చిన్న సహకారాలే సహాయపడతాయి. పెద్ద స్కోర్లు హెడ్‌లైన్స్‌లో నిలుస్తాయి, కానీ జట్టు గెలుపు గీత దాటడానికి దోహదపడే ఇలాంటి చిన్న సహకారాలే చాలా కీలకం. నేను హెడ్ కోచ్‌గా ఉన్నంత కాలం ఇదే మా ఫిలాసఫీగా ఉంటుంది.'అని గంభీర్ స్పష్టం చేశాడు.




# 2026 టీ20 ప్రపంచ కప్ నుండి నిష్క్రమణ

# పాకిస్తాన్‌కు మరో ఎదురుదెబ్బ!

## పాకిస్థాన్-బంగ్లాదేశ్ సిరీస్ కష్టాల్లో.. ఈ సిరీస్ ఇప్పుడు రద్దు అయ్యే అవకాశం



**ఢిల్లీ:** పాకిస్తాన్ క్రికెట్ టీమ్ మార్చి 2026లో బంగ్లాదేశ్‌కు వెళ్లి మూడు మ్యాచ్‌ల ఓడీఐ సిరీస్ ఆడాల్సి ఉంది. కానీ ప్రస్తుతం ఈ సిరీస్ పూర్తిగా అనిశ్చితిలో పడింది. పశ్చిమ ఆసియాలో (మిడిల్ ఈస్ట్) జరుగుతున్న జియోపాలిటికల్ టెన్షన్స్, ఇజ్రాయెల్-ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు, ఇతర దేశాల (దుబాయ్, సౌదీ అరేబియా వంటివి) ప్రమేయం కారణంగా పాకిస్తాన్ టీమ్ బంగ్లాదేశ్‌కు ట్రావెల్ చేయడం ప్రమాదకరంగా మారింది. సిరీస్ షెడ్యూల్ ప్రకారం పాకిస్తాన్ టీమ్ మార్చి 9న ఢాకాకు చేరుకోవాలి. మూడు ఓడీఐ మ్యాచ్‌లు.. మార్చి 11, 13, 15 తేదీల్లో షేర్-ఎ-బంగ్లా నేషనల్ స్టేడియం (మిర్పూర్)లో జరగాల్సి ఉంది. పాకిస్తాన్ మీడియా ఔట్‌లెట్ జియో సూపర్ ప్రకారం, ప్రస్తుత రీజనల్ టెన్షన్స్ మరింత పెరిగితే ట్రావెల్ రిస్కులు, సెక్యూరిటీ ఆందోళనలు పెరిగే అవకాశం ఉంది. అలాంటి పరిస్థితుల్లో సిరీస్ పోస్ట్‌పోన్ లేదా క్యాన్సిల్ అయ్యే అవకాశం ఉందని సోర్సెస్ తెలిపాయి. ్రాజదీ ఇంకా అధికారికంగా ఏమీ ప్రకటించలేదు, కానీ ఇన్‌సైడర్ల ప్రకారం సిరీస్ జరిగేందుకు పరిస్థితి మెరుగుపడాల్సి ఉంది. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు మాత్రం ఈ అనిశ్చితి గురించిన రిపోర్టులను తిరస్కరించింది. పీసీబీ నుంచి ఏవిధమైన అధికారిక కమ్యూనికేషన్ రాలేదని, సిరీస్ ప్రిపరేషన్స్ పూర్తి స్థాయిలో కొనసాగుతున్నాయని బీసీబీ అధికారులు చెప్పారు. ఢాకాకు పాకిస్తాన్ నుంచి డైరెక్ట్ ఫ్లైట్స్ అందుబాటులో ఉన్నాయని, బంగ్లాదేశ్‌లో ఎలాంటి సెక్యూరిటీ ఆందోళనలు లేవని వారు స్పష్టం చేశారు. ఈ సిరీస్ ముందు పాకిస్తాన్ టీ20 వరల్డ్ కప్ 2026లో సూపర్ 8 దశలోనే నిష్క్రమించింది. దీంతో పీసీబీ ఆటగాళ్లపై భారీ ఫైన్లు విధించింది (ప్రతి ఆటగాడికి పీకేఆర్5 మిలియన్). బాబర్ అజామ్, సైమ్ అయూబ్, మొహమ్మద్ నవాజ్ వంటి సీనియర్లను ఈ ఓడీఐ సిరీస్‌కు డ్రాప్ చేసే అవకాశం ఉందని రిపోర్టులు వచ్చాయి. యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలని పీసీబీ ఆలోచిస్తోంది. ప్రస్తుతం సిరీస్ భవిష్యత్ పూర్తిగా మిడిల్ ఈస్ట్ పరిస్థితులపై ఆధారపడి ఉంది. పరిస్థితి మెరుగుపడకపోతే రెండు బోర్డుల మధ్య చర్చలు జరిగి సిరీస్ పోస్ట్‌పోన్ అయ్యే అవకాశం ఉంది.

# పాక్ కంటే దారుణంగా భారత్!

## సెమీస్ ముందు టీమిండియాను టెన్షన్ పెడుతున్న గణాంకాలు




**ఢిల్లీ :** ఐసీసీ మెన్స్‌టీ20 వరల్డ్ కప్2026లో టీమ్ ఇండియా సెమీఫైనల్‌కు చేరుకున్నప్పటికీ, జట్టును కలవరపెడుతున్న ప్రధాన సమస్య ఫీల్డింగ్.. కీలక మ్యాచ్‌ల ముందు భారత జట్టు క్యాచింగ్‌లో తీవ్ర బలహీనత బయటపడింది. ఒక భయంకరమైన గణాంకం ఇప్పుడు అభిమానులను, జట్టు మేనేజ్‌మెంట్‌ను కలవరపెడుతోంది. టోర్నీలో భారత్ అద్భుత విజయాలు సాధిస్తున్నా, ఫీల్డింగ్ విషయంలో మాత్రం అత్యంత వెనుకబడి ఉంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న గణాంకాల ప్రకారం, క్యాచ్‌లు పట్టడంలో భారత్ 'చివరి' స్థానంలో నిలవడం గమనార్హం.

### పాకిస్థాన్ కంటే వెనుకబడిన టీమ్ ఇండియా!

సాధారణంగా ఫీల్డింగ్‌లో పాకిస్థాన్ ఆటగాళ్లను విమర్శిస్తుంటారు.. కానీ, ఈ ప్రపంచ కప్‌లో భారత్ వారికంటే పేలవ ప్రదర్శన చేస్తోంది టీమిండియా.. భారత్ సక్సెస్ రేటు కేవలం 72.7 శాతంగా ఉంటే పాకిస్తాన్ సక్సెస్ రేటు 83.3 శాతంగా ఉంది.. సూపర్-8కు చేరిన అన్ని జట్లలో భారత్ క్యాచింగ్ సక్సెస్ రేటు అతి తక్కువగా ఉంది. ఇంగ్లాండ్ 87.2 శాతంతో అగ్రస్థానంలో ఉండగా, భారత్ అట్టడుగున నిలిచింది.

### వెస్టిండీస్ మ్యాచ్‌లో బయటపడ్డ బలహీనతలు

ఆదివారం వెస్టిండీస్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో భారత్ విజయం సాధించినా, ఫీల్డింగ్ లోపాలు స్పష్టంగా కనిపించాయి. అభిషేక్ శర్మ.. రోస్టన్ చేజ్ క్యాచ్ వదిలేశాడు (ఆ తర్వాత చేజ్ 40 పరుగులు చేశాడు).. తిలక్ వర్మ.. రూథర్‌ఫోర్డ్ క్యాచ్‌ను నేలపాలు చేశాడు.. మరోసారి అభిషేక్ శర్మ.. పావెల్ ఇచ్చిన సులభమైన క్యాచ్‌ను వదిలివేశాడు.. ఒకవేళ వెస్టిండీస్ బ్యాటర్లు ఆ క్యాచ్‌ల తర్వాత మరింత రెచ్చిపోయి ఉంటే ఫలితం మరోలా ఉండేది.

### టోర్నీలో ఇప్పటివరకు కోల్పోయిన క్యాచ్‌లు

ఈ ప్రపంచ కప్‌లో టీమ్ ఇండియా ఇప్పటివరకు మొత్తం 13 క్యాచ్‌లను నేలపాలు చేసింది. పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లోనే ఏకంగా 4 క్యాచ్‌లు వదిలేశారు. నాకౌట్ దశలో ఇంగ్లాండ్ వంటి పటిష్టమైన జట్లతో తలపడేటప్పుడు, ఒక్క క్యాచ్ వదిలేసినా అది మ్యాచ్ ఫలితాన్ని మార్చేసే ప్రమాదం ఉంది.

**జట్ల వారీగా క్యాచింగ్ సక్సెస్ రేటు:**

ఇంగ్లాండ్ 87.2 శాతం
జింబాబ్వే 85.4 శాతం
వెస్టిండీస్ 84.6 శాతం
పాకిస్తాన్ 83.3 శాతం
భారత్ 72.7 శాతంగా మాత్రమే ఉంది..

**అయితే, "క్యాచ్‌లు మ్యాచ్‌లను గెలిపిస్తాయి" అన్నది క్రికెట్ సామెత. సెమీఫైనల్స్ చేరిన ఆనందంలో ఉన్న సూర్యకుమార్ యాదవ్ బ్రిగేడ్, ఈ ఫీల్డింగ్ లోపాలను వెంటనే సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉంది. లేదంటే సెమీస్‌లో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు.**

# "అది ఫీల్డింగ్ హా.. మీకు క్రికెట్ రాదు"..

## భారత్‌పై మరోసారి విషం కక్కిన పాక్ మాజీ ప్లేయర్..




టీ20 వరల్డ్ కప్‌లో టీమిండియా సెమీఫైనల్‌కు చేరింది. భారతీయులందరూ సంతోషంగా ఉన్నారు. కానీ.. పాకిస్థాన్ మాజీ ప్లేయర్లు, ఆ దేశస్థులకు మాత్రం కడుపు మంట పెరిగింది. ఇండియాతో జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ చిత్తుగా ఓడిపోయింది. తర్వాత సూపర్-8 నుంచి ఎలిమినేట్ అయ్యింది. ఈ నేపథ్యంలో భారత ప్లేయర్ల తీరుపై పాకిస్థాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ ఆమిర్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. ఆమిర్ ప్రత్యేకంగా ఫీల్డింగ్‌ను విమర్శించాడు. మూడు-నాలుగు క్యాచ్లు మిస్ అయ్యాయని, బుమ్రా తప్ప మిగతా బౌలర్లందరూ బలహీనంగా ఉన్నారని అభిప్రాయపడ్డాడు. మొత్తం ఆట ఒక బౌలర్ల మీదే ఆధారపడి ఉంటుందన్నాడు. ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. ఇటీవల ఆమిర్ ఇండియా సెమీఫైనల్‌కు చేరదని జోష్యం చెప్పాడు. భారతీయ జట్టు సెమీస్ క్వాలిఫై కాదని చెప్పిన మాటలు సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలకు దారి తీశాయి. ఇప్పుడు భారత్ సెమీస్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఇప్పటికీ వక్ర బుద్ధి, విషం కక్కడం మానడం లేదు. తాజాగా ఇండియా-వెస్టిండీస్ మ్యాచ్ తర్వాత.. సంజు శామ్సన్ తన జీవితంలో అత్యుత్తమ ఇన్నింగ్స్ ఆడాడని కొనియాడుతూనే.. భారత్‌కు ఇప్పటికీ బెస్ట్ మంచి క్రికెట్ ఆడటం రాలేదన్నాడు. అంటే భారత్ బెస్ట్ ఫర్ఫామెన్స్ ఇవ్వలేకపోతోందని చెప్పాడు. తమ జట్టు పరిస్థితిని పట్టించుకోకుండా.. భారత్ ప్రదర్శన, బౌలింగ్, టీమ్ లోపాలను ఎత్తి చూపడంపై తీవ్ర చర్చకు దారి తీసింది. ఆ దేశస్థులతో పాటు టీమిండియా ఫ్యాన్స్ సైతం మండిపడుతున్నారు. ముందు మీది మీరు కనుక్కోండి అంటూ ఫైర్ అవుతున్నారు.

# ఉగాదికి విశ్వంభర స్పెషల్ గ్లింప్స్




మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా రూపొందుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'విశ్వంభర'పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. దర్శకుడు వశిష్ట ఈ సోషియో ఫాంటసీ ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తుండగా,యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. ఈ చిత్రంలో త్రిష, ఆషిక రంగనాథ్ కథానాయికలుగా నటిస్తున్నారు. సంగీతాన్ని ఎంఎం కీరవాణి అందిస్తుండగా, ఛాయాగ్రహణ బాధ్యతలు చోటా కే నాయుడు నిర్వహిస్తున్నారు. విజువల్‌గా తెలుగు ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించాలనే లక్ష్యంతో ఈ చిత్రం అత్యాధునిక సాంకేతికతతో రూపొందుతోంది. షూటింగ్ పూర్తయినప్పటికీ 'విశ్వంభర' విడుదల కొంతకాలంగా వాయిదా పడుతోంది. ప్రధాన కారణం విజువల్ ఎఫెక్ట్స్ పనులేనని తెలుస్తోంది. అత్యున్నత స్థాయి సీజీ వర్క్ అవసరం కావడంతో ఎక్కడా రాజీ పడకుండా మేకర్స్ సమయం తీసుకుంటున్నారు. టీజర్‌లోని కొన్ని గ్రాఫిక్స్‌పై సోషల్ మీడియాలో వచ్చిన విమర్శలను సీరియస్‌గా తీసుకుని రీ-వర్క్ కూడా చేపట్టినట్లు సమాచారం.

ఈ చిత్రంలో వీఎఫ్ఎక్స్‌కే దాదాపు రూ.75 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నారనే వార్తలు ఇండస్ట్రీలో చక్కర్లు కొడుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం ఉగాది సందర్భంగా 'విశ్వంభర' స్పెషల్ గ్లింప్స్ విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అదే గ్లింప్స్‌తో పాటు అధికారిక రిలీజ్ డేట్ ప్రకటించే అవకాశముందన్న ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే టీజర్‌తో మంచి క్రేజ్ తెచ్చుకున్న ఈ చిత్రం, కొత్త గ్లింప్స్‌తో అంచనాలను మరింత పెంచే అవకాశముందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. కథ విషయానికి వస్తే, 'విశ్వంభర' 14 లోకాల కాన్సెప్ట్ చుట్టూ తిరిగే ఫాంటసీ అడ్వెంచర్‌గా ఉండబోతుందనే టాక్ వినిపిస్తోంది. పౌరాణికంగా చెప్పబడే ఊర్ధ్వ లోకాలు, అధో లోకాల నేపథ్యంతో కథ సాగుతుందని, వీటికి మించి ఉన్న 'విశ్వంభర' అనే ప్రత్యేక లోకాన్ని చేరుకోవడానికి హీరో చేసే సాహస యాత్ర ప్రధాన కథాంశమని ప్రచారం.

ఈ స్టోరీ లైన్ మెగా అభిమానుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇటీవల జరిగిన ఓ ప్రమోషనల్ ఈవెంట్‌లో నిర్మాత ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ థియేట్రికల్ ట్రైలర్ ఇప్పటికే సిద్ధంగా ఉందని తెలిపారు. టీజర్ లో చూసిన విజువల్స్‌తో పోలిస్తే ట్రైలర్ పూర్తిగా భిన్నంగా, మైండ్ బ్లోయింగ్ అనుభూతిని ఇస్తుందని ఆయన వ్యాఖ్యానించడంతో అభిమానుల్లో ఉత్సాహం రెట్టింపు అయింది. టీజర్‌పై వచ్చిన విమర్శలకు ట్రైలర్‌తో గట్టి సమాధానం ఇవ్వాలన్నదే యూనిట్ లక్ష్యమని తెలుస్తోంది.




# స్పిరిట్ నుంచి ప్రకాశ్ రాజ్ ఔట్

గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో మోస్ట్ ఎవెయిటెడ్ క్రేజీ ప్రాజెక్ట్ స్పిరిట్. యానిమల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ షూటింగ్ ఇప్పటికే మొదలైంది. కాగా ఈ చిత్రంలో విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ కీలక పాత్రలో నటిస్తున్నట్టు వార్తలు వచ్చాయి. అయితే స్పిరిట్ షూటింగ్‌ను తాను ఇంకా మొదలుపెట్టలేదని క్లారిటీ కూడా ఇచ్చాడు ప్రకాశ్ రాజ్. ఇదిలా ఉంటే మరోవైపు ఎవరూ ఊహించని విధంగా బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ లుక్‌ను షేర్ చేశారు. ఈ నేపథ్యంలో తాజా పుకారు ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. మేకర్స్ ప్రకాశ్ రాజ్ పేరు ట్యాగ్ చేయకపోయే సరికి దాదాపు స్పిరిట్ నుంచి తప్పుకున్నట్టేనంటూ కొత్త వార్త తెరపైకి వచ్చింది. రాజకీయాలకు సంబంధించిన కామెంట్స్ చేయడం సినిమాపై ప్రభావం చూపించే అవకాశం ఉందని సందీప్ రెడ్డి వంగా ప్రకాశ్ రాజ్‌కు చెప్పాడట. అయితే కామెంట్స్ చేయడం గురించి ప్రకాశ్ రాజ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి ఎలాంటి హామీనివ్వకపోవడంతో ఈ సినిమా నుంచి ప్రకాశ్ రాజ్ తప్పించి వివేక్ ఒబెరాయ్‌ను తీసుకున్నట్టు వార్తలు వస్తున్నాయి. కానీ ఈ వార్తలపై మేకర్స్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. హై ఓల్టేజీ కాప్ డ్రామా నేపథ్యంలో రాబోతున్న ఈ చిత్రంలో యానిమల్ ఫేం తృప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తోంది.

# టాక్సిస్‌లో తబాహి సాంగ్ విడుదల

కన్నడ రాకింగ్ స్టార్ యష్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం యష్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలవనుందనే విశ్వాసం అభిమానుల్లో కనిపిస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై హైప్‌ను అమాంతం పెంచేసింది. తాజాగా ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'తబాహి'ను మేకర్స్ విడుదల చేశారు. అయితే కేవలం ఆడియో రూపంలో మాత్రమే సాంగ్ విడుదల కావడంతో ఫ్యాన్స్ కొంత నిరాశ వ్యక్తం చేస్తున్నారు. విజువల్ ప్రెజెంటేషన్ కోసం ఎదురు చూసిన అభిమానులకు లిరికల్ లేదా వీడియో సాంగ్ రాకపోవడం చిన్న నిరుత్సాహమే అయినప్పటికీ, పాట మాత్రం మంచి రెస్పాన్స్ అందుకుంటోంది. ఈ సాంగ్‌ను పాన్ ఇండియా స్థాయిలో అన్ని ప్రధాన భాషల్లో విడుదల చేశారు. తెలుగులో ఈ పాటకు ప్రముఖ లిరిసిస్ట్ రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించగా, సంగీత దర్శకుడు విశాల్ మిశ్రా స్వరపరచి స్వయంగా ఆలపించారు. మ్యూజిక్‌లో యాక్షన్ మూడ్, ఎమోషనల్ అండర్‌టోన్ కలగలిపిన శైలి కనిపిస్తోందని సంగీత ప్రేమికులు అభిప్రాయపడుతున్నారు. 'టాక్సిక్'లో యష్‌కు జోడీగా కియారా అద్వాని నటిస్తుండగా, కీలక పాత్రల్లో నయనతార, హ్యూమా ఖురేషి, తారా సుతారియా, రుక్మిణి వసంత్, టోవినో థామస్ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ తారాగణం సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది. కెవిఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ బ్జడెట్ చిత్రం మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. మొత్తానికి 'తబాహి' సాంగ్‌తో 'టాక్సిక్' మ్యూజికల్ జర్నీ ప్రారంభమైంది. త్వరలో విజువల్ సాంగ్ విడుదలైతే అంచనాలు మరింత పెరగడం ఖాయం.







# ఉస్తాద్ నుంచి పవన్ మరో లుక్

పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ప్రాజెక్ట్ ఉస్తాద్ భగత్ సింగ్ హరీష్ శంకర్ డైరెక్షన్‌లో తెరకెక్కుతున్నది. ఈ మూవీలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. రాశీఖన్నా కీలక పాత్రలో నటిస్తోంది. టాలీవుడ్ టాప్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన దేఖ్ లేంగే సాలా, సాంగ్స్ నెట్టింట వైరల్ అవుతున్నారు. మేకర్స్ ఏదో ఒక ప్రమోషనల్ మెటీరియల్ రిలీజ్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. తాజాగా రిలీజ్ చేసిన లుక్‌లో ఉస్తాద్ భగత్ సింగ్‌గా పవన్ కల్యాణ్ తన దైన స్టైల్‌లో చైర్‌పై కూర్చొని ఛిల్ అవుట్ మూడ్‌లో ఉండటం చూడొచ్చు. ఈ స్టిల్ చూస్తుంటే అభిమానులు ఆశించే ఎంటర్‌టైన్‌మెంట్ ఉస్తాద్ భగత్ సింగ్‌లో పుష్కలంగా ఉండబోతున్నట్టు హరీష్ శంకర్ హింట్ ఇచ్చేస్తున్నాడు. తాజా లుక్ అభిమానులు, మూవీ లవర్స్‌లో మరింత హైప్ పెంచేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మేకర్స్ ఇప్పటికే రిలీజ్ చేసిన ఉస్తాద్ భగత్ సింగ్ గ్లింప్స్‌లో భగత్.. భగత్ సింగ్ మహంకాళి పోలీస్‌స్టేషన్, పత్తర్ గంజ్, ఓల్డ్ సిటీ. ఈ సారి పర్ ఫార్మన్స్ బద్దలైపోద్ది.. అంటూ పవన్ కల్యాణ్ చెబుతున్న డైలాగ్స్ సినిమాపై అంచనాలు పెంచుతున్నాయి.గబ్బర్ సింగ్ లాంటి బ్లాక్ బస్టర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రాన్ని మార్చి 26న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.

# పెద్ది రెండో సింగిల్ విడుదలకు సిద్ధం

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'పెద్ది' రెండో సింగిల్ 'రాయ్ రాయ్ రా రా' విడుదలపై ఎట్టకేలకు క్లారిటీ వచ్చింది. తొలి పాట 'చికిరి చికిరి'కి మంచి స్పందన లభించిన నేపథ్యంలో రెండో సాంగ్‌పై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈసారి ఎలాంటి ప్రోమో విడుదల చేయకపోవడంతో పాట రిలీజ్ టైమ్‌పై కొంత గందరగోళం నెలకొంది. తాజా అప్‌డేట్ ప్రకారం 'రాయ్ రాయ్ రా రా' పాటను మంగళవారం సాయంత్రం 7:02 గంటలకు విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. రిలీజ్ టైమ్‌ను కన్ఫర్మ్ చేస్తూ చరణ్‌కి సంబంధించిన పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. ఆ పోస్టర్‌లో చరణ్ మాస్ అవతార్‌లో కనిపిస్తూ ఫ్యాన్స్‌ను ఉత్సాహపరుస్తున్నారు. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం ఈ పాట మోటివేషనల్ టచ్‌తో కూడిన మాస్ నంబర్‌గా ఉండనుంది. ముఖ్యంగా చరణ్ డాన్స్ మూవ్స్ ఈ సాంగ్‌కు హైలైట్ అవుతాయని టాక్. తన ఎనర్జీ, గ్రేస్‌తో చరణ్ మరోసారి అభిమానులను అలరించనున్నాడని తెలుస్తోంది. ఇప్పటికే సోషల్ మీడియాలో ఈ సాంగ్‌పై భారీ చర్చ నడుస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.




Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 9666052221

# పిల్లలకు మానసిక ఆరోగ్యము అవసరం

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



**నేటి సాక్షి,మంచిర్యాల జిల్లా:** పిల్లలకు మానసిక ఆరోగ్యము అవసరమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సముదాయంలోని జిల్లా అదనప కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, వైద్య శాఖ అధికారులతో కలిసి కార్యక్రమ సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలలో మానసిక పరివర్తన కలుగజేయడం, ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయడం, పౌష్టికాహారము, జీర్ణమయ్యే ఆహార పదార్థాలు తీసుకోవడం అలవాటు చేయాలని తెలిపారు. మానసిక ఆరోగ్యంలో భాగంగా ఎలాంటి సందేహాలున్న 14416 నంబర్‌లో సంప్రదించినట్లయితే ప్రత్యేక వైద్య నిపుణులచే ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. మానసిక ఒత్తిడికి గురవుతున్నా, పరీక్షలకు భయపడుతున్న ఉచిత కౌన్సిలింగ్ ద్వారా టెలిమేడ్ మానస్ కార్యక్రమంలో భాగంగా సేవలు పొందవచ్చని తెలిపారు. 8 ఆర్‌బిఎస్‌కే బృందాల ద్వారా జిల్లాలోని అన్ని పాఠశాలలలో పరీక్షలు జరిగే కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలను ప్రదర్శించడం జరుగుతుందని, విద్యార్థులు భయపడకుండా పరీక్షలు రాయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డా. ఏ ప్రసాద్, డిపిఓ ప్రశాంతి, సిహెచ్ఓ లింగారెడ్డి, వెంకటేశ్వర్లు, లక్ష్మణస్వామి, సంపత్ కుమార్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, జిల్లాలోని ఆర్ బి ఎస్ కే వైద్యులు పాల్గొన్నారు

# నిరుపేదల సేవే ట్రస్ట్ లక్ష్యం

### బండారి లక్ష్మణ్, బండారి రాజేశ్వరి మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు



**నేటి సాక్షి,మంచిర్యాల జిల్లా,చెన్నూర్:** నిరుపేదలకు సేవ చేయడమే లక్ష్యంగా తన తల్లి బండారి రాజేశ్వరి జ్ఞాపకార్థం ట్రస్ట్ స్థాపించినట్లు బండారి లక్ష్మణ్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా చెన్నూరు, కోటపల్లి, వేమనపల్లి మండలాలకు చెందిన 30మంది నిరుపేదలకు శ్రీ కిరణ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో కంటి ప్రత్యేక వైద్య నిపుణుడు డాక్టర్ పాశం మహేష్ చే ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించి, మందులు అందజేసినట్లు ఆయన తెలిపారు. గతంలోనూ బండారి రాజేశ్వరి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులతో పాటు పలువురికి ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించామని, రానున్న రోజుల్లోనూ ట్రస్ట్ ద్వారా నిరుపేదలకు మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకువస్తామని లక్ష్మణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కిరణ్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్‌కు ఘన సన్మానం

### మజీద్ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కారం - సామరస్యమే సమాజ అభివృద్ధికి మూలం అని పిలుపు



**నేటి సాక్షి గజ్వేల్ :** సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్‌కు ఆదివారం మహమ్మదీయ మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ, అత్తెల్లి శ్రీనివాస్ ప్రజలతో సన్నిహితంగా మెలుగుతూ వారి కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతూ ప్రజా నాయకుడిగా మంచి పేరు తెచ్చుకున్నారని తెలిపారు. స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేసి ప్రజల ఆశీర్వాదంతో ఘన విజయం సాధించడం ఆయన ప్రజాదరణకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజాసేవ పట్ల ఆయన చూపుతున్న అంకితభావం రాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని అభిప్రాయపడ్డారు. రంజాన్ పవిత్ర మాసం సందర్భాన్ని పురస్కరించుకుని ఆయనను సన్మానించడం తమకు ఆనందంగా ఉందని కమిటీ ప్రతినిధులు తెలిపారు. సమాజంలో ఐక్యత, సామరస్య వాతావరణం నెలకొల్పేందుకు కౌన్సిలర్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. అనంతరం కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, "హిందూ–ముస్లిం భాయి భాయి" అనే భావనతో అందరం కలిసికట్టుగా జీవించడం ద్వారానే దేశం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 20వ వార్డులో మత భేదాలు లేకుండా ప్రజలందరినీ కలుపుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారంతో శక్తివంచన లేకుండా కృషి చేస్తామని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, శుభ్రత, సామాజిక ఐక్యతపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేస్తూ, శాంతి, సామరస్యంతో సమాజం ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ మతిన్, జమీల్ మజీద్ కమిటీ ఇమామ్ తో పాటు ముస్లిం మైనార్టీలు పాల్గొన్నారు

# కమనీయం-రమణీయం.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

- వేములకుర్తిలో ఒడి బియ్యం సమర్పించిన మహిళలు భక్తుల ప్రత్యేక మొక్కులు
- పంచామృత అభిషేకాలు, పల్లకి సేవలతో అంగరంగ వైభవం





**నేటి సాక్షి - ఇబ్రహీంపట్నం,( రాధారపు నర్సయ్య ):** ఇబ్రహింపట్నం మండలం వేములకుర్తి గ్రామంలోని అతిపురాతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు హోలీకి మూడు రోజుల ముందు ప్రారంభమై అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం గ్రామస్తులు, దాతల సహకారంతో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, ఖానాపూర్ వాస్తవ్యులు యజ్ఞ అర్చకులు చక్రపాణి అగమనరసింహమూర్తి చార్యులు స్వామివారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. మూడు రోజులుగా లోకక్షేమార్థం జరుగుతున్న యజ్ఞాన్ని వేదమంత్రోచ్ఛారణ మధ్య పూర్ణాహుతితో ముగించారు. అనంతరం ఆలయంలో బలిహరణ కార్యక్రమం నిర్వహించి సంప్రదాయ పద్ధతుల్లో వేడుకలు కొనసాగించారు. యజ్ఞం అనంతరం స్వామివారిని ప్రత్యేక పల్లకిలో బాజా భజంత్రిల నడుమ ఊరేగింపుగా తీసుకొచ్చి కళ్యాణ మండపంలో కొలువుదీర్చారు. అక్కడ పంచామృతాభిషేకం నిర్వహించి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి అలివేలు మంగమ్మ సమేతంగా శాస్త్రోక్తంగా కళ్యాణం జరిపించారు. వేదమంత్రాల నాదంతో ఆలయం ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. కళ్యాణం అనంతరం మహిళలు ఒడి బియ్యం సమర్పించి తమ భక్తిశ్రద్ధలను వ్యక్తం చేశారు. భక్తులు ప్రత్యేక మెక్కులు చెల్లించుకొని స్వామివారికి పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తరి రామానుజం, ఉపసర్పంచ్ బర్మ మల్లయ్య, యామపుర్ సహకార సంఘం మాజీ చైర్మన్ అంకతి రాజన్న, మాజీ సర్పంచ్ సున్నం నవ్యశ్రీ, మాజీ ఎంపిటిసిలు దేశెట్టి మమత, పెంట లక్ష్మి, అర్చకులు మంత్రరాజం శ్రీనివాస్ చార్యులు, మంత్రరాజం జానకిరామకృష్ణ చార్యులు, మంత్రరాజం అరవింద్ కృష్ణ చార్యులు, సాముజి నవీన్ చార్యులు,అలాగే నాయకులు సున్నం సత్యం, పెంట లింబద్రి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుమ్మల రమేష్, పోతరాజు శివరాజం, దేశేట్టి రాజరెడ్డి, గుజ్జె గంగాధర్, లోక సురేష్, అరె రమేష్, గుమ్మల నరేష్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుమ్మల గంగన్న, ఆలయ కమిటీ అధ్యక్షుడు కొబ్బాజి లక్ష్మీనర్సయ్య, ఉపాధ్యక్షుడు రాధారపు రవి, కోశాధికారి అరె లింగారెడ్డి, రైటర్ రెడ్డవేన లక్ష్మీనర్సయ్యతో పాటు బస మల్లేశ్, కుమ్మరిపెల్లి నరేష్, నలిమెల రాజేందర్, వనతడుపుల శ్రీనివాస్, నాంపల్లి గణేష్, అకు రాజేశ్, మైలరపు గంగారాం, అల్లకోండ కిషన్, గుగ్లవత్ రాజేందర్, బర్కం రాజగంగారాం, అకు చిన్న రాజం, మంగ్లారపు వినోద్, సుద్దాల రెడ్డి తదితరులు, పెద్ద సంఖ్యలో భక్తులు మరియు మహిళలు పాల్గొన్నారు.భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ బ్రహ్మోత్సవాలు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపాయి.

# కళాశాల విద్యార్థులతో కూలీ పనులా?

## కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాల జువాలజీ విభాగంపై ఆరోపణలు





మార్కుల భయంతోనే నిర్మాణ పనుల్లో వెట్టిచాకిరి!

ఉన్నతాధికారుల విచారణకు విద్యార్థి సంఘాల డిమాండ్



**నేటి సాక్షి,కరీంనగర్:** నగరంలోని ప్రతిష్టాత్మకమైన ఎస్ఆర్ఆర్ (SRR) ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో చోటుచేసుకున్న ఓ ఘటన ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కళాశాలలోని జువాలజీ విభాగానికి సంబంధించి చేపట్టిన ఫిషరీస్ నిర్మాణ పనుల్లో విద్యార్థులను కూలీలుగా వాడుకున్నారనే తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చదువుకోవాల్సిన చేతులతో సిమెంటు, ఇటుకల పని చేయించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా నైపుణ్యం కలిగిన కూలీలతో చేయించాల్సిన పనులను, సోమవారం జువాలజీ విద్యార్థులతో చేయించారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "ప్రాక్టికల్స్ మరియు ల్యాబ్ మార్కుల విషయంలో ఇబ్బందులు పెడతారేమోనన్న భయంతోనే మేము ఈ నిర్మాణ పనుల్లో పాల్గొనాల్సి వచ్చింది" అని విద్యార్థులు వాపోతున్నారు. అధ్యాపకుల ఒత్తిడి కారణంగానే తాము ఇష్టం లేకపోయినా ఈ పనులు చేయాల్సి వచ్చిందని వారు ఆరోపిస్తున్నారు. విద్యార్థుల శ్రమను కేవలం విద్యా సంబంధిత పరిశోధనలకు, నేర్చుకోవడానికి మాత్రమే వినియోగించాలని, కానీ ఇలా భౌతిక శ్రమతో కూడిన నిర్మాణ పనులకు వాడుకోవడం అన్యాయమని విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. విద్యాసంస్థల్లో ఇలాంటి ధోరణి విద్యార్థుల మానసిక స్థితిపై ప్రభావం చూపుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై కళాశాల యాజమాన్యం తక్షణమే స్పందించి వాస్తవాలను వెల్లడించాలని విద్యార్థి వర్గాలు కోరుతున్నాయి. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని విచారణ జరిపించాలని, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. విద్యార్థులు ఎలాంటి భయాందోళనలు లేకుండా చదువుకునే వాతావరణాన్ని కల్పించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# 2025 రబీ సన్నరకం వరికి బోనస్



- అకాల వర్షాల పంటనష్టపరిహారం విడుదల చేయాలిలి
- జగిత్యాల జిల్లా రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం

**నేటి సాక్షి - జగిత్యాల బ్యూరో,( రాధారపు నర్సయ్య ):** 2025 సంవత్సరం రబీ పంటకాలంలో ప్రభుత్వానికి విక్రయించిన సన్నరకం వరి ధాన్యానికి సంబంధించిన బోనస్ మొత్తాన్ని ఇప్పటివరకు విడుదల చేయలేదని జగిత్యాల జిల్లా రైతు ఐక్యవేదిక నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తూ, గత రబీ సీజన్‌లో రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించిన ధాన్యానికి ప్రకటించిన బోనస్ చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే సాగు ఖర్చులు పెరగడం, ఎరువులు–విత్తనాల వ్యయభారం అధికమవడం, అప్పుల ఒత్తిడి వంటి సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో బోనస్ విడుదలలో ఆలస్యం రైతులను మరింత ఆర్థిక సంక్షోభంలోకి నెడుతోందని తెలిపారు. అదేవిధంగా గత రబీ పంటకాలంలో కురిసిన అకాల వర్షాల కారణంగా అనేక గ్రామాల్లో వరి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, సంబంధిత అధికారులు పంటనష్టాన్ని నమోదు చేసినప్పటికీ ఇప్పటి వరకు రైతులకు నష్టపరిహారం అందలేదని రైతు ఐక్యవేదిక నాయకులు వివరించారు. పెండింగ్‌లో ఉన్న సన్నరకం వరి బోనస్ రూపాయలు మరియు అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంటలకు సంబంధించిన పరిహారం తక్షణమే మంజూరు చేయాలని, ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి రైతులను ఆదుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు పన్నాల తిరుపతి రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నల్ల రమేష్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, బద్దం మహేందర్ రెడ్డి, బద్దం మహిపాల్ రెడ్డి, క్యాతం సంతోష్, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా ప్రజలకు హోళీ శుభాకాంక్షలు.

### జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**నేటి సాక్షి - జగిత్యాల బ్యూరో,( రాధారపు నర్సయ్య ):** హోలీ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రంగుల పండుగ హోలీ సమాజంలో ఐక్యత, స్నేహభావం, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే గొప్ప పండుగగా పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో, శాంతి వాతావరణంలో పండుగను జరుపుకోవాలని, ప్రతి కుటుంబం జీవితంలో రంగుల హరివిల్లు విరియాలని ఆకాంక్షించారు. హోలీ వేడుకలను నిర్వహించేటప్పుడు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. హానికర రసాయన రంగులను ఉపయోగించకుండా సహజ రంగులతో పండుగను జరుపుకోవాలని, చిన్నపిల్లలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. నీటి వృథాను నివారిస్తూ, పర్యావరణాన్ని కాపాడే విధంగా వేడుకలు నిర్వహించాలని కోరారు. ఇతరులకు ఇబ్బంది కలగకుండా పరస్పరం గౌరవభావంతో మెలగాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆరోగ్యంతో హోలీ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

TGTEL/25/A1737 | NETI SAKSHI

# గ్రామాలలో తాగునీటి సమస్యలను పరిష్కరించాలి

## బిజెపి మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్




- తక్షణమే ఇంటింటికి నీటి కుళాయి సౌకర్యం కల్పించాలి
- బోరింగ్ లోని పాత పైపులను మరమ్మత్తులు చేయాలి
- తాగునీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించాలి
- గ్రామంలో చలివేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి
- బిజెపి "జనతా వారధి" కార్యక్రమంలో భాగంగా పిజిఆర్ఎస్‌లో వినతి పత్రాలు

**నేటి సాక్షి, పాములపాడు:** పాములపాడు మండలంలోని, పలు గ్రామాల్లో తాగునీటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అధికారులు స్పందించి తాగునీటి సమస్యలను పరిష్కరించాలని బిజెపి మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్ కోరారు. భారతీయ జనతా పార్టీ "జనతా వారధి" కార్యక్రమంలో భాగంగా సోమవారం పీజీఆర్ఎస్‌లో తహసిల్దార్ జి.సుభద్రమ్మ, ఎంపీడీవో-ఎన్. చంద్రశేఖర్ లకు మండలంలోని, గ్రామాల్లో తాగునీటి సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్ మాట్లాడుతూ వేంపెంట, మిట్టకందాల, తుమ్మలూరు, పాములపాడు మరియు పలు గ్రామాల్లో తాగునీటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వేసవిలో ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు మంచినీటి సమస్య లేకుండా చేయాలని, అలాగే చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అత్యంత అవసరమని తెలిపారు. వేంపెంట గ్రామంలోని, శ్రీరామ్ నగర్‌లో గత కొన్ని నెలలుగా తాగునీరు బోరింగ్ పనిచేయక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే తాగునీటి బావిలో చెత్తాచెదారం చేరడంతో నీరు వాడుకోవడం లేదని, బోర్లు వేశారు కానీ బోరింగ్ సెట్టింగ్ బిగించలేదు. కృష్ణారావుపేటలోని, మాదిగ పేటలో గల బోరింగ్ గత కొన్ని నెలలుగా శిథిలవస్తులకు చేరింది. ఇంతవరకు మరమ్మతులకు నోచుకోలేదు. మిట్టకందాల గ్రామంలో బోరు వేశారు కానీ కుళాయిలు బిగించలేదు. బోరింగ్ సెట్టింగ్ ఏర్పాటు చేయకపోవడంతో ఎక్కువగా నీరు వృధా అవుతూ వృధా అయిన నీరు వీధుల వెంట ప్రవహిస్తూ దుర్వాసనతో దోమలు ఏర్పడి రోగాల బారిన పడుతున్నట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వ హాస్పిటల్ వద్ద బోరింగ్ మరమ్మతులకు నోచుకోక నీళ్లు రావడం లేదు. బోరింగ్ చుట్టూ చెత్తాచెదారులతో దుర్వాసన విరజులుతుందని తెలిపారు. వేసవిలో గ్రామాలలో తాగునీరు సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు గోపాలకృష్ణయ్య,, ప్రవీణ్, గోపాల్, బాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బాధపడకండి.. బాసటగా మేమున్నాం.!

- నిరుపేద కుటుంబానికి అండగా..కౌన్సిలర్ దంపతుల దొనికెల శిరీష నవీన్'లు
- అనారోగ్యంతో భర్త మృతి - ఆర్థిక కష్టాల్లో కుటుంబం
- బియ్యం, నిత్యావసర వస్తువులు అందించి భరోసా




**నేటి సాక్షి - మెట్‌పల్లి:** మెట్‌పల్లి పట్టణంలోని 14వ వార్డులో నివాసముంటున్న నిరుపేద కుటుంబానికి ఆపన్నహస్తంగా నిలిచిన వార్డు కౌన్సిలర్ దొనికెల శిరీష-నవీన్'లు, బియ్యం మరియు నిత్యావసర వస్తువులు అందించి మానవత్వాన్ని చాటారు. కుటుంబానికి భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మెట్‌పల్లి పట్టణంలోని 14వ వార్డుకు చెందిన చందనగిరి రోజా కుటుంబం ఇటీవల తీవ్ర విషాదాన్ని ఎదుర్కొంది. అనారోగ్యంతో ఆమె భర్త శ్రీనివాస్ మృతి చెందడంతో కుటుంబానికి పెద్ద దిక్కు లేకుండా పోయింది. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగిస్తున్న ఆ కుటుంబం మరింత కష్టాల్లోకి నెట్టబడ్డది. రోజువారీ అవసరాలకే ఇబ్బంది పడుతున్న పరిస్థితుల్లో రోజా 14వ వార్డు కౌన్సిలర్‌ను కలిసి తన బాధను వివరించారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన కౌన్సిలర్ దొనికెల శిరీష నవీన్, ఆ కుటుంబాన్ని పరామర్శించి బియ్యం మరియు ఇతర నిత్యావసర వస్తువులు అందించారు. భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు. పేదల కుటుంబాల సంతోషమే తమ లక్ష్యమని, వార్డు అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములవడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని మరోసారి చాటిచెప్పారు.

# సహజసిద్ధమైన రంగులతోనే హోళీ నిర్వహించాలి

## జిల్లా ఎస్పీ నితికా పంత్



**నేటి సాక్షి, కొమరం భీం ఆసిఫాబాద్:** ఆసిఫాబాద్ రేపు నిర్వహించుకోనున్న హోళీ పండుగ సందర్భంగా కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ గారు శుభాకాంక్షలు తెలిపారు. హోళీ పండుగను సాంప్రదాయబద్ధంగా, పరస్పర గౌరవంతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ప్రజలను కోరారు. హానికరమైన రసాయనిక రంగులు వాడరాదు - సహజ రంగులకే ప్రాధాన్యం ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా బలవంతంగా రంగులు చల్లడం, నీటి బెలూన్లు విసరడం నిషేధమని స్పష్టం చేశారు. ప్రజా ప్రదేశాల్లో అవాంఛనీయ ప్రవర్తనకు అనుమతి లేదు ప్రార్థనా మందిరాలు, రహదారులు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో వాహనదారులకు ఆటంకం కలిగించవద్దని సూచించారు. మహిళల పట్ల మర్యాదగా వ్యవహరించాలని, వేధింపులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా షీ టీమ్‌లు ప్రత్యేకంగా మోహరించి, ప్రధాన కూడళ్లలో నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు పండుగ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా నిర్వహిస్తామని, ఉల్లంఘనలకు ఎలాంటి సడలింపులు ఉండవని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా వాహనదారులు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. నీటి ప్రమాదాలపై అప్రమత్తత అవసరం ఈత రాని వారు చెరువులు, కుంటలు, కాలువల వద్దకు వెళ్లవద్దని, పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేశారు. అసత్య ప్రచారం, గొడవలు సహించబోవు సామాజిక మాధ్యమాల్లో అపోహలు వ్యాప్తి చేసినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రాహుల్ గాంధీ మీరిచ్చిన హామీలు ఏమయ్యాయి

## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్.



**నేటి సాక్షి వికారాబాద్ :** తెలంగాణ రావడానికి రాహుల్ గాంధీ కి తీరిక ఉండదు.ఎన్నికల ప్రచారం అనంతరం ఓట్లేసి గెలిపించిన ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం, వాళ్ళ అవసరం కోసం రాష్ట్రమంతా తిరిగారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత... ఓట్లేసిన ప్రజలు కష్టాల్లో ఉంటే మాత్రం కన్నెత్తి చూడరు. సమస్యలు తీర్చండని ప్రజలు రోడ్డెక్కితే పట్టించుకునే సమయం రాహుల్ గాంధీకి ఉండదు. రెండేండ్లలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో విషాహారం తిని చనిపోయిన పిల్లల విషయంలో స్పందన లేదు, మైనారిటీ గురుకుల పాఠశాలలో ఫుడ్‌పాయిజన్ అయినప్పుడు చిన్నారులను పరామర్శించేందుకు రాహుల్ గాంధీ గారికి సమయం లేదు. లగచర్ల గిరిజన రైతులను వేధించి, బెదిరించి, జైలులో పెట్టినప్పుడూ... రాహుల్ గాంధీ ఎక్కడున్నారు.? బుల్డోజర్లు పేదల జీవితాలను నాశనం చేస్తున్నప్పుడు ఆయనకు తెలంగాణ గుర్తుకు రాలేదు. కానీ....అదానీ గ్రూప్ స్పాన్సర్‌షిప్ చేసిన మెస్సీ ఫుట్‌బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ తిలకించేందుకు వికారాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల శిక్షణ కార్యక్రమానికి హాజరు కావడానికి మాత్రం సరిపడా సమయం దొరికింది.

### రాహుల్ గాంధీ .... కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి..?

ఎన్నికల హామీగా కాంగ్రెస్ ను గెలిపిస్తే సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మీరు ఇచ్చిన హామీ ఏమైంది..?ఎన్నికలకు ముందు తెలంగాణ రాష్ట్రంలో విస్తృతంగా పర్యటనలు చేసి, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు నేను పూచీ అంటూ మీరు ఇచ్చిన గ్యారెంటీ ఏమైంది..? హామీలు ఇస్తున్నాం ఆరు నూరైనా అమలు చేసి తీరుతాం అని గొప్ప గొప్ప మాటలు చెప్పిన మీరు, ఇచ్చిన 420 హామీలు గాలికి వదిలేసారు అవి నెరవేర్చటం సాధ్యం కాదు అని నిరూపించారు. దొంగ హామీలిచ్చి అమలు చేయడంలో సీఎం రేవంత్‌రెడ్డి చతికిలపడితే, మీరు సమాధానం చెప్పలేక తప్పించుకు తిరుగుతున్నారు. ఎన్నో ఆశలతో కాంగ్రెస్‌ను గెలిపించిన తెలంగాణ ప్రజలను రాహుల్ గాంధీ మోసం చేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు మీ చేతకాని ప్రభుత్వాన్ని గద్దె దించటం ఖాయం.

# గుండ్లపల్లిలో వారసంత లేక ఇబ్బందులు

## రహదారులే మార్కెట్లుగా మారిన పరిస్థితి



**నేటిసాక్షి, గన్నేరువరం,( బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి రహదారిపై ఆదివారం వచ్చిందంటే వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుండ్లపల్లి గ్రామంలో వారసంత లేక రైతులు అన్ని రకాల కూరగాయలు పండ్లు అమ్ముకునే రైతులు రోడ్డు కు ఇరువైపులా వారసంత నిర్వహిస్తున్నారు. గుండ్లపల్లి నుండి గన్నేరువరం వచ్చే వాహనాలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన రహదారులపై అక్రమంగా బండ్లు తాత్కాలిక షాపులు పెట్టి వ్యాపారం రోజు రోజుకు పెరుగుతూ వాహనదారులకు పెద్ద ముప్పుగా మారుతుంది. రోడ్లపై వ్యాపారుల వల్ల పరిస్థితి మరింత కష్టంగా మారుతుంది దీనిపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని వాహనదారులు కోరుతున్నారు.

# అంబేద్కర్ విగ్రహ శిలాఫలకాలు ధ్వంసం

## చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



**నేటిసాక్షి, తిరుమలాయపాలెం, (రుద్రరాజు):**


తిరుమలాయపాలెం మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహా. శిలాఫలకం ధ్వంసం చేసిన సంఘటన పై వివిధ దళిత సంఘాలు ఖండిస్తూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేయడం జరిగింది వెంటనే కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేయాలని లేకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు, అనంతరం. మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద. నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చింతిరాల నాగభూషణం. పాలే నియోజక వర్గం బి ఎ స్పి అధ్యక్షులు.వెన్నెబోయిన రమేష్. పాల్గొని ప్రసంగించారు, భారత రాజ్యాంగా నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం పై. దాడి చేసి శిలాఫలకం ధ్వంసం చేయడానికి ఎమ్మార్పీఎస్, బీఎస్పీ.మరియు అంబేద్కర్ వాదులు తీవ్రంగా ఖండిస్తుందని దాడికి పాల్పడిన వారి పైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, హస్నాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ బొబ్బిలి భరత్ చంద్ర, ప్రొఫెసర్ మాగి వెంకన్న, హస్నాబాద్ మూడో వార్డు సభ్యుడు. మాగి వెంకన్న డెమోక్రసీ మండల నాయకులు యాతాకులు నాగేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ హస్నాబాద్ గ్రామ కార్యదర్శి పల్లి వినోద్, పీడీఎస్యు.నాయకులు మాగి రాకేష్. బి.ఎస్.పి మండల నాయకులు పుల్లయ్య, హస్నాబాద్ గ్రామ అంబేద్కర్ కమిటీ. సభ్యులు మాగి వెంకటేష్,మాగి మహేష్,మాగి రస్వాంత్,మాగి నరేష్ పాల్గొన్నారు, ప్రజల మనోభావాలను దెబ్బతీసే ఇటువంటి ఘటనలను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని దుండగులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు

# ధర్మారం ఆదర్శ పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తు గడువు పెంపు



**నేటి సాక్షి, ధర్మారం:** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ఆరవ తరగతి ప్రవేశం, ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్ల కొరకు మార్చి 10 వ తేదీ వరకు అవకాశం ఉందని సోమవారం ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. 2026-27 అకడమిక్ సంవత్సరానికి గాను ధర్మారం ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి కోసం మరియు ఏడు నుండి పదవ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్ల ప్రవేశాల కోసం ఆన్లైన్ అప్లై చేసుకునే తేదీ నీ పొడిగించారు అని, అర్హత కలిగిన మండల విద్యార్థిని విద్యార్థులు సంబంధిత తెలంగాణ మోడల్ స్కూల్ అధికారిక tgmstelnganagovin వెబ్ సైట్ లో మార్చి 10 వ తేదీ వరకు ఆన్లైన్ లో అప్లయ్ చేసుకోవాలని, అప్లయ్ చేసుకున్నవారికి ఏప్రిల్ 19వ తేదీ న ప్రవేశ పరీక్ష స్థానిక ధర్మారం ఆదర్శ పాఠశాలలో నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఆన్లైన్ అప్లై సులభతరం చేసేందుకు విద్యార్థులు వారి తల్లి తండ్రులకు పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆన్లైన్ అప్లై కౌంటర్‌ను సంప్రదించాలన్నారు. ధర్మారం మండల అర్హత గల విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.

# మల్లన్న, బీరప్ప గుడ్డికి విరాళం.



**నేటి సాక్షి , శంకర్ పల్లి,( సుధాకర్ గౌడ్ ):** చేవెళ్ల మండలంలోని నాంచారి గ్రామంలో మల్లన్న, బీరప్ప దేవాలయాల అభివృద్ధి కోసం స్థానిక ప్రజా ప్రతినిధులు, దాతలు ముందుకు వచ్చారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు కౌన్సిలర్ అత్తిలి మనిషా అనంతరెడ్డి దంపతులు రూ.51 వేల విరాళాన్ని ఆలయ అభివృద్ధికి అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధికి సహకరించిన దాతలను గ్రామస్తులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, దాతలు ఇదే విధంగా సహకరించాలని గ్రామ పెద్దలు ఆకాంక్షించారు.

# గొల్లగూడ టిఆర్ఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

### కమిటీలో యువతకు పెద్దపీట గ్రామంలో అందరిని కలుపుకొని పనిచేస్తామన్న యువకులు



**నేటి సాక్షి, రంగారెడ్డి జిల్లా ( సుధాకర్ గౌడ్):** చేవెళ్ల మండలం గొల్లగూడ లో ఆదివారం నాడు బీఆర్ ఎస్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ కమిటీలో యువతకు పెద్దపీట వేశారు యువతతో గ్రామ అభివృద్ధి జరుగుతుందని అన్ని రంగాలలో యువత ముందుండి నడిపిస్తుంది అందుకని గ్రామ టిఆర్ఎస్ నాయకులు యువతకు అవకాశం కల్పించింది గొల్లగూడ గ్రామం వర్కింగ్ ప్రెసిడెంట్ గా మన్మోహన్ గౌడ్ ను వైస్ ప్రెసిడెంట్ గా మురహరి ని యూత్ ప్రెసిడెంట్ గా మల్లేశ్ ని వైస్ ప్రెసిడెంట్ గా శశివర్ధన్ ను గ్రామ పెద్దలు,ఉప సర్పంచ్ ఇంజమూరి రాజేందర్ గౌడ్,మాజీ సర్పంచ్ రామచంద్రయ్య,మండల అధ్యక్షుడు పసులది ముకుందం గౌడ్,మనోహర్ గౌడ్,మాధవ్ గౌడ్ గారు,నరేందర్ గౌడ్ గారు కరెనోళ్ల రామచంద్రయ్య,అంజయ్య, గోపాల్, తూర్పు సత్తయ్య విజయకుమార్ గౌడ్ శ్రీకాంత్ గౌడ్, మొండివాగు రాజు, ఊరెల్ల శంకర్,ఎం మహేందర్, నాగుల ఆంజనేయులు అల్వాల్ కుమార్ చెవుల మాణిక్యం పీ శ్రీనివాస్ గౌడ్,పైలు మహేందర్ బంటు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు,

# ”బుద్ధునితో నా ప్రయాణం

### విజయవంతం చేయండి



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని కళాభారతిలో నేడు (మంగళవారం) అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారు ప్రదర్శించే ”బుద్ధునితో నా ప్రయాణం నాటకం”ను ప్రతి ఒక్కరు చూసి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు డాక్టర్ మువ్వా రామారావు, డాక్టర్ జాడి రాజు అన్నారు. సోమవారం స్థానిక విజేత, హాసితా డిగ్రీ కళాశాలలో మరియు జ్యోతి హాస్పిటల్ నందు ప్రచార నిమిత్తం పోస్టర్ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పరిసర ప్రాంత ప్రజలు ప్రతి ఒక్కరు ఈ నాటకం చూసి జీవిత సత్యాన్ని తెలుసుకోవాలని, బుద్ధుడు చెప్పిన మార్గాలను ప్రతి మనిషి పాటించినట్లయితే సుఖమయ జీవితాన్ని అనుభవించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూరి ప్రభాకర్, జె. కొండల్ రెడ్డి, బొప్పని నగేష్ కందుకూరి సుదర్శన్, దేగల వీటి, హరికృష్ణ, మధు అఖిల్, అజయ్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం

### సర్పంచ్ రజిత పరశురామ్



**నేటి సాక్షి, జగదేవపూర్:** క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతో దోహదపడతాయని తిగుల్ గ్రామ సర్పంచ్ రజిత పరశురామ్ మరియు గజ్వేల్ న్యూరో వైద్యుడు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. తిగుల్ స్పోర్ట్స్ క్లబ్ మరియు గజ్వేల్ న్యూరో సంయుక్త ఆధ్వర్యంలో జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలు సోమవారం ఘనంగా ముగిశాయి. ముందుగా సర్పంచ్ రజిత పరశురామ్, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, ఎం.డి భానుచందర్ క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో జిల్లావ్యాప్తంగా వివిధ గ్రామాల నుండి మొత్తం 46 టీమ్‌లు ఉత్సాహంగా పాల్గొన్నాయి. హోరాహోరీగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో గజ్వేల్ న్యూరో తిగుల్ జట్టు ప్రథమ స్థానంలో నిలవగా, అహ్మదిపూర్ జట్టు ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ. 15,000, ద్వితీయ బహుమతిగా రూ. 10,000 నగదుతో పాటు షీల్డ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తిగుల్ గ్రామం క్రీడలకు పుట్టినిల్లు అని, యువత స్పోర్ట్స్ క్లబ్ ద్వారా గ్రామానికి పూర్వ వైభవం తీసుకురావడం అభినందనీయమని కొనియాడారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, క్రీడల్లో రాణించి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ భూమయ్య, పిఈటి రాజిరెడ్డి, స్పోర్ట్స్ క్లబ్ ప్రతినిధులు వంశీధర్ రెడ్డి, కర్ణాకర్ మరియు వివిధ పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి డివిజన్ ఆర్డీవోగా జి. నరసింహారావు బాధ్యతలు స్వీకారం



- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఆర్డీవో
- సంక్షేమ పథకాల సమర్థ అమలుపై కలెక్టర్ సూచనలు

**నేటి సాక్షి, మెట్‌పల్లి,( రాధారపు నర్సయ్య ):** మెట్‌పల్లి డివిజన్ ఆర్డీవోగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జి. నరసింహారావు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ బి. సత్యప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పరిపాలనలో సమన్వయం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో నూతన ఆర్డీవో జి. నరసింహారావు కలెక్టర్ బి. సత్యప్రసాద్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయనకు కలెక్టర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త బాధ్యతల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేయాలని పేర్కొన్నారు. ముఖ్యంగా రెవెన్యూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట కాలవ్యవధిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, జిల్లా అభివృద్ధి కోసం పరిపాలనా యంత్రాంగం సమన్వయంతో ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు.

# అర్జునగుట్టలో గుడుంబా స్థావరలపై దాడి



- ముగ్గురిపై కేసు నమోదు

**నేటి సాక్షి ,మంచిర్యాల:** అర్జున్ గుట్ట గ్రామాల్లో ప్రభుత్వ నిషేధిత గుడుంబని తావులేకుండా, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడమే లక్ష్యంగా కోటపల్లి పోలీసులు ముమ్మర చర్యలు చేపట్టారు. కోటపల్లి ఎస్సై రాజశేఖర్ కి అందిన నమ్మదగిన సమాచారం మేరకు సోమవారం అర్జునగుట్ట గ్రామంలోని పలు అనుమానిత ప్రాంతాల్లో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నిల్వ ఉంచిన ప్రభుత్వ నిషేధిత గుడుంబాను మరియు తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల్లో పట్టుబడిన వ్యక్తులపై పోలీసులు కేసులు నమోదు చేశారు: దొరికిన నిధుతులు ఇలా ఉన్నాయి ఆకుదారి అనిల్ 20 సం” ఇతని వద్ద నుండి 10 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా, గుడుంబా తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 300 లీటర్ల బెల్లపు పానకాన్ని పోలీసులు అక్కడికక్కడే ధ్వంసం చేశారు. రెండో వ్యక్తి అయినా అట్టేలా మల్లయ్య 62 సం ” ఇతని వద్ద నుండి 15 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. మూడో వ్యక్తి అయినా ఆకుదారి సదువలి 40 సం ” ఈమె వద్ద నుండి 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. గుడుంబా వల్ల ఎన్నో కుటుంబాలు చితికిపోతున్నాయని, జీవితాలు కూలితున్నాయి అని ప్రజల ప్రాణాలతో చెలగాటమే అని ఇలాంటి అక్రమ తయారీదారులపై ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు. ఈ ఆపరేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ బుజ్జి బాబు, TGSP కానిస్టేబుల్స్ మల్లేష్, సాయి కృష్ణ, మరియు నరేష్ లు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



**నేటి సాక్షి , మంచిర్యాల జిల్లా :**ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన గజెల్లి నర్సయ్య తన భూమిలోకి కొందరు అక్రమంగా చొరబడి బోర్ వేశారని, ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం దుగ్నేపల్లి గ్రామానికి చెందిన కాసిపాక విజయ్ కుమార్, బెల్లంపల్లి పట్టణం కాంట్రాక్టర్ బస్తీకి చెందిన దాగం చరణ్ తాము తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని పోరాడామని, తమపేర్లను ఉద్యమకారుల జాబితాలో నమోదు చేయాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు. భీమిని మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ అబ్ రార్ తమ తాత ముత్తాతలకు చెందిన షెత్ సింధీ భూములను అన్యాక్రాంతం కాకుండా తమకు వర్తించే విధంగా న్యాయ సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన చునార్కర్ తారాబాయి, చునార్కర్ శ్యాం రావు తాము సంవత్సరాలుగా కాస్తు, కబ్జాలో ఉండి సాగు చేసుకుంటున్న భూమికి నూతన పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు. మందమర్రి మండలం అందుగులపేట గ్రామానికి చెందిన బొద్దుల స్వప్న దివ్యాంగురాలు అయిన తనకు ప్రభుత్వ పథకాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం శ్రీరాంపూర్ కు చెందిన పోలికోట సుజిత్ నిరుపేద ట్రాన్స్ జెండర్ అయిన తనకు రెండు పడక గదుల ఇండ్ల పథకంలో ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. డీ మార్కేషన్, జాతీయ రహదారుల విస్తరణలో అవార్డు పెంచాలని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, ప్రభుత్వ భూముల కబ్జాలు, బఫర్ జోన్ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని, అభివృద్ధి చర్యలు తీసుకోవాలని, అంత్యోదయ కార్డు మంజూరు కొరకు ఇతర అంశాలపై దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని దుద్దిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మంథని నియోజకవర్గ శాసనసభ్యులుగా ప్రజలకు ఎనలేని సేవలు చేశారని, మంథని ప్రాంత అభివృద్ధిపై విశేష కృషి చేశారని తెలిపారు. ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన





- వేదమంత్రోచ్చారణల నడుమ ప్రాణ ప్రతిష్ఠ
- మహా అన్నదానంతో భక్తి పరవశం

**నేటి సాక్షి - కోరుట్ల,( రాధారపు నర్సయ్య ):** కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నగర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో సోమవారం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. వేదమంత్రోచ్చారణల మధ్య శ్రీ లక్ష్మీనరసింహస్వామి, శ్రీ శివపార్వతుల విగ్రహాలను భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠించారు. కండ్లె వంశీయులు అతి పురాతనమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రాంతంలో నూతనంగా ఆలయ నిర్మాణం చేపట్టి ఆధ్యాత్మిక క్షేత్రానికి మరింత వైభవాన్ని తీసుకొచ్చారు. ఈ క్రమంలో సోమవారం పూజారులు శ్యామ్ సుందర్, శ్రీధర్ ఆధ్వర్యంలో విగ్రహాలకు శాస్త్రోక్తంగా ప్రాణ ప్రతిష్ఠ నిర్వహించారు. వేదమంత్రాల నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమోగగా భక్తులు భక్తి పరవశంలో మునిగిపోయారు. ప్రతిష్ఠాపన అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత మున్సిపల్ కమిషనర్ కండ్లె గంగారాం, కౌన్సిలర్లు తెడ్డు శ్రీజ విజయ్, సురేందర్, 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బలిజ రాజారెడ్డి, గంగాధర్, సురేష్, నరేష్, రాజేష్, రవి, అనిల్, పవన్, ఉమేష్‌తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు. ఆధ్యాత్మిక ఉత్సాహంతో జరిగిన ఈ వేడుకలు కోరుట్ల పట్టణంలో భక్తి వాతావరణాన్ని నెలకొల్పాయి.

# అందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యం





- ఎమ్మెల్యే. గిత్త.జయసూర్య

**నేటి సాక్షి జూపాడుబంగ్లా:** నందికొట్కూరు నియోజకవర్గం జూపాడుబంగ్లా మండలం తాటిపాడు గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ కార్యక్రమంలో ఎంపిడిఓ. గోపీకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య వారికి ఎంపిడిఓ గోపీకృష్ణ స్వాగతం పలికి బొక్కే ఇచ్చి పూలమాలలతో శాలువాలతో ఎమ్మెల్యే గారికి ఎంపిడిఓ గోపీకృష్ణ సన్మానం చేయడం జరిగింది. తర్వాత తాటిపాడు గ్రామ పెద్దలు ఘనంగా సత్కరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అందరికీ అందుబాటులో ఉండే ప్రభుత్వం.. ఇది పేదల ప్రభుత్వం. వాడ వాడ కి ప్రజలకు అందుబాటులో ఉండేందుకు అందరూ ఆరోగ్యంగా ఉండాలని అందరికీ ఉపయోగము పడే విధంగా మన రాష్ట ప్రభుత్వం మంచి మంచి కార్యక్రమాలు చేపడుతుంది. కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అబివృద్ధి, కోసం పాటుపడుతోందని ఎమ్మెల్యే గిత్త తెలపడం అయినది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు పాల్గొనడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా తాటిపాడు గ్రామానికి చెందిన షేక్ షాల్మియా గారికి 20350/- రూపాయలు మరియు దీపిక గారికి 30028/- రూపాయలు మంజూరైన చెక్కులను కూటమి నాయకులతో కలిసి వారి ఇంటికి వెళ్లి పంపిణీ చేసిన నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు పాల్గొనడం జరిగింది.

# మానేరుపై బ్రిడ్జ్ నిర్మాణానికి పెరుగుతున్న మద్దతు!



- మైలారం మైసమ్మ గుట్ట ప్రాంతాన్ని సందర్శించిన వివిధ గ్రామాల సర్పంచులు
- సప్తగిరి కాలనీ వరకు బ్రిడ్జ్ నిర్మించాలని పంచాయతీల ఏకగ్రీవ తీర్మానం
- ప్రజాభిప్రాయాన్ని గౌరవించకుంటే పోరాటం తప్పదని జేఏసీ హెచ్చరిక

**నేటి సాక్షి గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండలంలోని మైలారం నుండి కరీంనగర్ సప్తగిరి కాలనీ వరకు మానేరు నదిపై బ్రిడ్జ్ నిర్మించాలనే డిమాండ్ మరింత ఊపందుకుంది. బ్రిడ్జ్ జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ పిలుపు మేరకు సోమవారం మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు మైలారం మైసమ్మ గుట్ట ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా బ్రిడ్జ్ నిర్మాణానికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించడమే కాకుండా, తమ గ్రామ పంచాయతీల తరపున చేసిన ఏకగ్రీవ తీర్మాన పత్రాలను జేఏసీ చైర్మన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. మైలారం నుండి సప్తగిరి కాలనీ స్మశాన వాటిక వరకు బ్రిడ్జ్ నిర్మించడం వల్ల మెజారిటీ ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈ ప్రతిపాదనకు సర్పంచులు మద్దతు తెలపడం ఉద్యమానికి మరియు ప్రజాభిప్రాయానికి ఎంతో బలాన్ని ఇచ్చిందన్నారు. బ్రిడ్జ్ నిర్మాణంతో చేకూరే ప్రధాన ప్రయోజనాలు: గన్నేరువరం మండల ప్రజలకు కరీంనగర్ కేవలం 7 కి.మీ. దూరంతో చాలా దగ్గర అవుతుంది. మైలారం-బెజ్జంకి రూట్‌లో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ మంజూరు చేసిన డబుల్ రోడ్డు ద్వారా కరీంనగర్ వాసులకు హైదరాబాద్ ప్రయాణంలో 30 కి.మీ. దూరం తగ్గుతుంది. భూసేకరణ సమస్య ఉండదు: ప్రభుత్వం ఆధీనంలో ఇప్పటికే భూములు ఉన్నందున అప్రోచ్ రోడ్ల కోసం కొత్తగా భూమి సేకరించాల్సిన అవసరం తక్కువగా ఉంటుంది. స్వయంభూ మల్లికార్జున స్వామి, మానసా దేవి, లక్ష్మీ గణపతి ఆలయ దర్శనానికి వచ్చే భక్తులకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది. మానేరు డ్యామ్ కోసం భూములు కోల్పోయిన రైతులకు ఈ ప్రాంత అభివృద్ధి ద్వారా న్యాయం జరుగుతుంది. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మరియు ఆర్ అండ్ బి అధికారులు ప్రజాప్రతినిధుల, ప్రజల అభిప్రాయాలను గౌరవించాలని వారు కోరారు. ఒకవేళ బ్రిడ్జ్ నిర్మాణం వేరే చోట చేపట్టినట్లయితే పెద్ద ఎత్తున ప్రజా పోరాటానికి సిద్ధమని సర్పంచులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ అందుకున్న కెఎన్ఎం కళాశాల అధ్యపకురాలు స్వప్న

- ఘనంగా సన్మానించిన అధ్యాపకులు
- హర్షం వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు, కళాశాల ప్రిన్సిపాల్, స్టాఫ్..





**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గత నాలుగు సంవత్సరాలుగా వృక్ష శాస్త్రం అధ్యాపకురాలుగా కొనసాగుతున్న రావుల స్వప్న కు రాజస్థాన్ రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయమైన శ్రీ జగదీష్ ప్రసాద్ జబర్మల్ తిబ్రేవాలా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు. డాక్టర్ రావుల స్వప్న , డాక్టర్ దినేష్ కుమార్ సింగ్ పర్యవేక్షణలో ఏ స్టడీ ఆన్ స్పెషల్ స్పీసిస్ అవైలబుల్ ఇన్ నేచర్ అండ్ దేర్ ఇంపాక్ట్ ఆన్ డిక్రీజింగ్ ఎయిర్ పొల్యూటెన్స్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశం పైన పరిశోధన నిర్వహించి డాక్టరేట్ పట్టాను పొందారు. డాక్టర్ రావుల స్వప్న గత 17 సంవత్సరాలుగా వృక్ష శాస్త్రంలో తెలంగాణలోని వివిధ డిగ్రీ కళాశాలలో వృక్ష శాస్త్రం అధ్యాపకురాలుగా ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దడం, విద్యా బోధనలోనే కాకుండా తను విద్యార్థి జీవితంలో కూడా అన్ని తరగతులలో ఫస్ట్ క్లాస్ విత్ డిస్టింక్షన్ కలిగిన స్టూడెంట్ గా రావుల స్వప్న నిలిచేవారు. రావుల స్వప్న కుటుంబంలో కూడా తన భర్త పసుల పురుషోత్తం గారు కూడా మ్యాథమెటిక్స్ లెక్చరర్ గా మోడల్ స్కూల్స్ లో ఉద్యోగం కొనసాగిస్తున్నారు. భార్యాభర్తలు ఇరువురు ఉపాధ్యాయ వృత్తికి అంకితమై పని చేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రావుల స్వప్న మాట్లాడుతూ, తాను డాక్టరేట్ పొందే విధంగా నాకు పూర్తి సహాయ సహకారాలు అందించిన నా తల్లిదండ్రులు రావుల పాపయ్య, కృష్ణవేణి మరియు నా భర్త పసుల పురుషోత్తం గారి మరియు తోటి అధ్యాపకుల ప్రోత్సాహం వల్లనే నేను ఇది సాధించగలిగాను అని తెలియజేశారు. రావుల స్వప్నకు డాక్టరేట్ రావడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ ఎం. భీమార్జునారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అంతేకాక కళాశాలలోని అధ్యాపకులు డాక్టరేట్ పట్టా సాధించినట్లయితే ఉన్నత విద్య మరింత నాణ్యతతో ముందుకు పోతుందని, పరిశోధనలు మరింత మెరుగవుతాయని ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ భీమార్జునరెడ్డి అధ్యాపకులు ఉద్దేశించి ప్రసంగించారు. రావుల స్వప్నకు డాక్టరేట్ రావడం పట్ల కళాశాల అధ్యాపకులు వెంకటరమణ, డా గుమ్మడి నరేష్, నాగరేఖా రాణి, రవీందర్ బాబు, డాక్టర్ శివకృష్ణ, అకాడమిక్ కో-ఆర్డినేటర్ నాగరాజు, అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

# హస్నాబాద్ గ్రామంలో ఘర్షణపై విచారణ జరిపిన స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్



**నేటి సాక్షి తిరుమలాయపాలెం(రుద్రరాజు):** తిరుమలాయపాలెం మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో ఇరువర్గాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలను విడివిడిగా విచారించారు ఘటనకు దారితీసిన కారణాలను సవివరంగా తెలుసుకుని గ్రామంలో శాంతి భద్రతలు కాపాడే దిశగా సూచనలు చేశారు ఎవరూ చట్టాన్ని చేతిలోకి తీసుకోకూడదని స్పష్టం చేస్తూ పరస్పర ఆరోపణలు పక్కనపెట్టి గ్రామాభివృద్ధి కోసం కలిసి పనిచేయాలని సూచించారు ఇరువర్గాల పెద్దలతో చర్చలు జరిపి శాంతియుతంగా సమస్యను పరిష్కరించే మార్గాలను చూపించారు గ్రామంలో తిరిగి శాంతి వాతావరణం నెలకొనేలా పోలీసుల పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు అదనపు బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు వెల్లడించారు అపోహలు, వదంతులు వ్యాప్తి చెందకుండా గ్రామస్తులు సహకరించాలని కోరారు సోషల్ మీడియా ద్వారా తప్పుదారి పట్టించే ప్రచారం చేయవద్దని హెచ్చరించారు శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు ఇరువర్గాలు పరస్పర గౌరవంతో ముందుకు సాగాలని గ్రామ పెద్దలు కూడా విజ్ఞప్తి చేశారు అధికారులు జోక్యంతో సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత అట్టి విగ్రహం వద్ద శిలాఫలకాన్ని ధ్వంసం చేయటం సరికాదని నిర్వర్గాలు సమన్వయంతో గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఘర్షణలకు తావిచ్చే సమస్యలు కొని తెచ్చుకొని ఇబ్బందులు ఎదుర్కోవద్దని అట్టి వారి పైన పూర్తిస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సూచించారు

# స్వపరిపాలన దినోత్సవం



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలంలోని బొత్తలపాలెం గ్రామం ఉన్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులుగా, ఉపాధ్యాయులుగా గౌతమి, శ్రావ్య, సుశాంత్, భరత్, ప్రియాంక, కౌశిక్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇంజం, నర్సిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు సైదులు, ఉపాధ్యాయులు స్వాతి, నాగేశ్వరి, రేణుక, జనార్ధన్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సామ్రాజ్యం గోపాల్, గ్రామ పెద్దలు రాఘవరెడ్డి, తదితరులు పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

# ఒలింపియాడ్‌లో ఎవర్షైన్ స్కూల్ విద్యార్థులు




**నేటి సాక్షి, తిరుమలాయపాలెం, (మెట్టు రుద్రరాజు ):** తిరుమలాయపాలెం మండల పరిధిలోని దమ్మాయిగూడెం గ్రామంలోని ఎవర్షైన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయి ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్ పోటీ పరీక్షలో విశేష ప్రతిభ కనబర్చారు. ఈ పరీక్షల్లో వరుసగా మూడోసారి స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించడం విశేషంగా నిలిచింది. 2025-2026 విద్యా సంవత్సరానికి నిర్వహించిన ఈ జాతీయ స్థాయి పోటీ పరీక్షకు పాఠశాల నుండి మొత్తం 19 మంది విద్యార్థులు ఎంపిక కాగా, అందులో 18 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో ముగ్గురు విద్యార్థులు జిల్లా ర్యాంకర్లుగా నిలిచి పాఠశాలకు గౌరవాన్ని తీసుకువచ్చారు. షేక్ అజ్మత్ పాషా- 5వ తరగతి, ఎల్. రితేష్ - 7వ తరగతి, పి. అభిషేక్ - 7వ తరగతి, ఈ విజయంపై పాఠశాల ప్రిన్సిపాల్ మేరికుట్టి చెరియన్ ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు ఇలాంటి పోటీ పరీక్షలపై దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థులను ప్రోత్సహించిన స్కూల్ యాజమాన్యాన్ని కూడా ఆమె అభినందించారు. విద్యార్థుల విజయం పట్ల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. విజేతలకు అవార్డుల ప్రదానోత్సవం మార్చి 11, 2026న హైదరాబాద్‌లోని భారతీయ విద్యాభవన్, కింగ్ కోటి ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# కొణిదెలలో ఎద్దుల పోటీలు

యజమానులకు సత్కరించిన. సిద్దయ్య స్వీట్ బేకరీ యజమాని.



**నేటి సాక్షి నందికొట్కూరు :** నందికొట్కూరు నియోజవర్గం కొణిదెల గ్రామంలో శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి తిరుణాల సందర్భంగా బండలాగుడు పోటీలకు ఎద్దుల యజమానులు పోటీలలో పాల్గొనడానికి వివిధ గ్రామాల నుంచి తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎద్దుల యజమానులకు నందికొట్కూరు స్వీట్ బేకరీ యజమాని సిద్దయ్య వారికి శాలువతో సత్కరించి, షీల్డ్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ నాయకులు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

# గ్రామ కంఠం భూమి కబ్జా

కాపాడాలని అధికారులకు వినతి



**నేటిసాక్షి ,జగదేవపూర్ :** జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో సర్వే నంబర్ 768, 769 గల భూమిలో నాలుగు గుంటల భూమిని కొంతమంది కబ్జా చేసారని కాలనీ వాసులు సోమవారం ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డికి వినతిపత్రం అందించారు. కబ్జాను అడ్డుకుంటే దాడులు చేస్తున్నారని స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 1985ప్రాంతంలో ఆ సర్వే నంబర్ లో కొంతమంది దళితులకు ఇంటి స్థలాలు ఇవ్వడం జరిగిందని చెప్పారు. నాలుగు గుంటల భూమిని కాలనీ అభివృద్ధి కోసం కేటాయించడం జరిగిందని తెలిపారు. ముగ్గురు వ్యక్తులు భూమిని కబ్జా చేసుకొని ఇదేందని అడిగితే దాడులు చేస్తున్నారని ఆరోపించారు. కొంతమంది నాయకులు వారికి వత్తసు పలుకుతూ కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకొని సమస్య పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్



**నేటి సాక్షి చిలుకూరు:** చిలుకూరు మండలం ఆచార్యులగూడెం గ్రామంలో 8 లక్షల ఎస్డిఏఫ్ నిధులతో సొసైటీ గోడౌన్ నుండి బీసీ స్మశాన వాటిక వరకు సిసి రోడ్డు నిర్మాణ కార్యక్రమం, గ్రామంలో నూతన ట్రాన్స్ఫార్మర్ ప్రారంభోత్సవం గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి లక్ష్మీ బిక్షం, ఉప సర్పంచ్ నెమ్మది వీరబాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది.గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం,పంచాయతీ కార్యదర్శి రామారావు, గ్రామ పెద్దలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బస్టాండ్ సీట్‌లోనే జీవనయాత్ర 'ముగింపు'

**దవాఖాన నుంచి తిరుగు ప్రయాణం.. ఇంటికి చేరకుండానే..**

**కళ్లముందే చనిపోయిన భర్తను చూసి విలపించిన ముసలి సహచరి**

**నేటి సాక్షి, జగిత్యాల బ్యూరో (రాధారపు నర్సయ్య):** జగిత్యాల బస్టాండ్‌లో జరిగిన ఘటన అందరిని కంటతడి పెట్టిస్తుంది. గుండెను పిండేసే ఘటన సోమవారం జరిగింది. శ్వాస తీసుకోలేక అవస్థపడుతూ కట్టుకున్న ముసలి సహచరితో కలిసి దవాఖానకు వచ్చిన వృద్ధుడు.. అన్ని పరీక్షలు చేయించుకుని మందులు చేతబట్టుకుని తిరుగు ప్రయాణం ప్రారంభించినా, ఇంటికి చేరకుండానే కాటికి పయనమయ్యాడు. బస్టాండ్ సీట్‌లో కూర్చున్నట్టే ఆయన జీవన యాత్ర ముగిసింది.

### దమ్ముతో ఆసుపత్రి చేరి.. మందులతో తిరుగు ముఖం

జగిత్యాల జిల్లా మల్లాపూర్‌కు చెందిన గంగారాం తన భార్యతో కలిసి శ్వాసకోశ సమస్యతో జగిత్యాల పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి వచ్చాడు. దమ్ముతో శ్వాస తీసుకోలేక అవస్థపడుతున్న ఆయనకు వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చారు. చికిత్స పూర్తయ్యాక ఇద్దరూ ఊపిరి పీల్చుకుని ఇంటి దారి పట్టాలని బస్టాండ్‌కు చేరుకున్నారు. జీవితాంతం తోడుగా నిలిచిన భార్య పక్కనే ఉండగా, బస్ కోసం ఎదురుచూస్తూ సీట్లో కూర్చున్న గంగారాం ఒక్కసారిగా కదలకుండా 'పోయాడు'.!

### సీట్‌లోనే నిశ్చలంగా.. 108 సిబ్బంది నిర్ధారణ

భర్త కదలకపోవడం గమనించిన భార్య ఆందోళనతో అక్కడున్న ఆర్టీసీ సిబ్బందికి తెలియజేసింది. వెంటనే 108 అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న వైద్య సిబ్బంది పరిశీలించగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు. మందులు వేసుకోకుండానే... ఇంటికి చేరకుండానే జీవితం మధ్యలోనే ఆగిపోవడం అక్కడున్న వారందరినీ కలచివేసింది.

### బొట్టు చెరిపేసుకుని.. కన్నీటితో కడసారి వీడ్కోలు

తన కళ్లముందే.. కట్టుకున్న భర్త ప్రాణాలు విడిచిపెట్టడంతో ఆ ముసలి సహచరి బోరున విలపించింది. బొట్టు చెరిపేసుకుని, కుమిలి కుమిలి కంటనీరు కొంగుతో తుడుచుకుంటూ.. అదే కొంగుతో భర్త మొహంపై వాలుతున్న ఈగలను తోలుతూ అక్కడే కూర్చుంది. 'ఇంటికి తీసుకెళ్తాను' అన్న ఆశ ఒక్క క్షణంలో చెదిరిపోవడంతో ఆమె గుండె ద్రవించింది. అడిగిన వారికల్లా వేదనతో సమాధానమిస్తూ విగతజీవిని చూస్తూ విలపించిన ఆమె దుఃఖం అక్కడున్న ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించింది. అనంతరం పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. జీవితాంతం తోడుగా నడిచిన ఇద్దరిలో ఒకరి ప్రయాణం అక్కడితో ముగియగా.. మరొకరి జీవితం శూన్యంగా మారిన ఆ క్షణం జగిత్యాల బస్టాండ్‌లో నిశ్శబ్దాన్ని మిగిల్చింది.

# అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

**పెద్దాపూర్'లో విషాదం..**

**ఒంటరైన ముగ్గురు చిన్నారులు**

**నేటి సాక్షి, మెట్‌పల్లి (రాధారపు నర్సయ్య):** మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఇల్లెందుల దివ్య (34) అనే వివాహిత తన నివాసంలో అనుమానాస్పద పరిస్థితుల్లో ఉరివేసుకుని మృతి చెందినట్లు సమాచారం. సంఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు, మూడేళ్ల కుమారుడు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చిన్నారులను వదిలి ఆమె మృతి చెందడం గ్రామస్తులను కలచివేసింది.

### వివరాలు గోప్యం.!

ఈ ఘటనకు గల యిచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు.



# 'చేప ముల్లు' ఇరుక్కుందని వస్తే..

- ఈఎన్టీ స్పెషలిస్ట్ లేకుండానే ఎండోస్కోపీ?
- ఎంబీబీఎస్ లతోనే ట్రీట్‌మెంట్ ఇప్పిస్తున్న వైనం వెలుగులోకి..
- బాధితుడి ఆవేదన.. యాజమాన్యం పొంతన లేని వివరణ
- పలుమార్లు ఆసుపత్రి సీజ్ అయినా.. యథావిధిగా కొనసాగింపుపై అనుమానాలు






**నేటి సాక్షి, మెట్‌పల్లి (రాధారపు నర్సయ్య):** గొంతులో 'చేప ముల్లు'.. ఇరుక్కొనడంతో ఆసుపత్రి చేరిన ఓ వ్యక్తి అనుభవం మెట్‌పల్లిలో ప్రైవేట్ వైద్యసంస్థల పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. 'ఈఎన్టీ' స్పెషలిస్ట్ అందుబాటులో లేకపోయినా 'ఎండోస్కోపీ' పేరుతో ఫీజులు వసూలు చేశారన్న ఆరోపణలు చర్చనీయాంశమయ్యాయి.

### ఓపీ ఫీజు రూ.300.. ఎండోస్కోపీ పేరుతో రూ.800

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మహితాపూర్ గ్రామానికి చెందిన రఘుపతి అనే వ్యక్తి గొంతులో చేప ముల్లు ఇరుక్కొనడంతో నొప్పిగా ఉండటంతో మెట్‌పల్లి పట్టణంలోని సూర్య ఆసుపత్రిని ఆశ్రయించాడు. ఆసుపత్రికి వెళ్లిన వెంటనే ఓపీ ఫీజు పేరుతో రూ.300 వసూలు చేసి, గొంతులో ముల్లు ఉండవచ్చని ఎండోస్కోపీ చేయాల్సి ఉంటుందని మరో రూ.800 తీసుకున్నారని ఆయన తెలిపారు. అయితే అక్కడ ఈఎన్టీ స్పెషలిస్ట్ డాక్టర్ అందుబాటులో లేకపోయినా ఉన్నట్టు చెప్పి పరీక్షలు నిర్వహించారని ఆరోపించారు. ఎండోస్కోపీ చేసినట్లు చేసి 'ఏమీ కనిపించడం లేదు' అని చెప్పిన వైద్యుడు వెంటనే గ్లూకోజ్ ఎక్కించాలని సూచించాడని చెప్పారు. 'వ్యాధి నిర్ధారణ కాకముందే గ్లూకోజ్ ఎందుకు?' అని ప్రశ్నించగా, యాంటీబయాటిక్ ఎక్కించాల్సి ఉంటుందని సమాధానం ఇచ్చినట్లు వెల్లడించారు. ఇందాక పరీక్ష చేసిన వారు ఈఎన్టీ వైద్యులా? అని ప్రశ్నించగా, వారు కేవలం ఎంబీబీఎస్ డాక్టర్ మాత్రమేనని, స్పెషలిస్ట్ కాదని స్పష్టం చేసినట్లు నాగిరెడ్డి రఘుపతి తెలిపారు. అనంతరం 'స్పెషలిస్ట్ సాయంత్రం 6 గంటలకు వస్తారు' అని సిబ్బంది చెప్పడంతో అనుమానం వచ్చి ఆసుపత్రి నుంచి వెనుదిరిగినట్లు పేర్కొన్నారు. 'నాకు గొంతులో చేప ముల్లు ఇరుక్కొని నొప్పిగా ఉండటంతో ఆసుపత్రికి వెళ్లాను. డాక్టర్ ఉన్నారని చెప్పి ఓపీకి 300 రూపాయలు తీసుకున్నారు. ఎండోస్కోపీ చేయాలని 800 రూపాయలు తీసుకున్నారు. చూసి ఏమీ లేదన్నారు. గ్లూకోజ్ ఎక్కించాలన్నారు. స్పెషలిస్ట్ ఎక్కడ అని అడిగితే సాయంత్రం వస్తారని చెప్పారు. దీంతో అనుమానం వచ్చి బయటకు వచ్చాను. బాధ్యులపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలి' అని రఘుపతి ఆవేదన వ్యక్తం చేశారు.

### ఆసుపత్రి సీజ్ చేశారని ఆరోపణ.. యాజమాన్యం పొంతన లేని వివరణ

గతంలో కూడా ఈ ఆసుపత్రిని ఉన్నతాధికారులు పలుమార్లు సీజ్ చేసినట్లు బాధితుడు ఆరోపించారు. ప్రైవేట్ ఆసుపత్రులు బోర్డులు వేరుగా పెట్టి, సరైన నిపుణులు అందుబాటులో లేకుండానే వైద్యం అందిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక ఆసుపత్రి యాజమాన్యం ప్రతినిధి ప్రవీణ్ కుమార్ స్పందిస్తూ, తమ ఆసుపత్రిలో ఈఎన్టీ వైద్యులు కేవలం ఆపరేషన్ అవసరాల నిమిత్తమే అందుబాటులో ఉంటారని తెలిపారు. సాధారణ ఓపి కేసులను ఎంబీబీఎస్ వైద్యులే పరిశీలిస్తారని, ఇదే విషయాన్ని బాధితునికి మొబైల్ ఫోన్ ద్వారా వివరించినట్లు చెప్పారు. అయితే స్పెషలిస్ట్ అందుబాటులో లేని విషయాన్ని ముందుగానే స్పష్టంగా తెలియజేశారా? ఎండోస్కోపీ ఫీజు ఎందుకు వసూలు చేశారు? అనే ప్రశ్నలు మాత్రం సమాధానం కోరుతున్నాయి. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# కలికోట-పోతారం అడవిలో పెద్దపులి కలకలం

- కలికోట సూరమ్మ చెరువు పంటభూముల్లో పాదముద్రలు గుర్తింపు
- లొంక రామన్న ప్రాంతంలోనూ అడుగులు.. అప్రమత్తంగా ఉండాలని సూచనలు



**నేటి సాక్షి, కథలాపూర్ (రాధారపు నర్సయ్య):** కథలాపూర్ మండలంలోని అటవీప్రాంతంలో పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది.! మండలంలోని కలికోట సూరమ్మ చెరువు పరిసర పంటభూముల్లో గుర్తించిన పాదముద్రలు గ్రామస్తుల్లో భయాందోళనలకు దారితీశాయి. ముఖ్యంగా మార్క రాజేశం పొలం వద్ద కనిపించిన అడుగుల ముద్రలను గ్రామస్తులు గమనించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు.

### పాదముద్రల పరిశీలన.. పెద్దపులిదేనని నిర్ధారణ

సమాచారం అందుకున్న ఫారెస్ట్ అధికారులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పాదముద్రలను సమగ్రంగా పరిశీలించారు. పరిశీలన అనంతరం అవి పెద్దపులివేనని నిర్ధారించారు. దీంతో పరిసర గ్రామాల ప్రజల్లో ఆందోళన నెలకొంది. రైతులు పంటచేలకు వెళ్లడానికే వెనుకంజ వేస్తున్నారు.

### పోతారం గ్రామంలోనూ అడుగుల జాడ

ఇదిలా ఉండగా, కథలాపూర్ మండలం పోతారం గ్రామంలోని లొంక రామన్న ప్రాంతంలో కూడా పెద్దపులి అడుగులు కనిపించడం మరింత కలవరానికి కారణమైంది. ఈ ప్రాంతాన్ని కూడా అటవీశాఖ అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ట్రేస్ ఔట్ ప్రక్రియ ఆధారంగా పెద్దపులి నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి మండలం కోనాపూర్ రాళ్లవాగు వైపు లేదా రుద్రంగి మండలం మానాల అడవుల వైపుకు కదిలి ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.

### అప్రమత్తతే రక్షణ.!

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఒంటరిగా పొలాలకు వెళ్లవద్దని, గుంపులుగా వెళ్లాలని అటవీశాఖ అధికారులు సూచించారు. పశువులను అడవికి సమీప ప్రాంతాల్లో మేతకు వదలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనుమానాస్పద చలనం గమనించిన వెంటనే అటవీశాఖకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పెద్దపులి సంచారం వార్తలతో గ్రామాల్లో భయాందోళనలు నెలకొన్నప్పటికీ, అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని, ప్రజలు గందరగోళానికి గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు. కలికోట గ్రామంలోని మార్కం రాజేశం అనే రైతుకు చెందిన పొలంలో పెద్దపులి తిరిగిన ఆనవాళ్లను సోమవారం ఉదయం ఫారెస్ట్ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో రైతులు, ప్రజలు ఒంటరిగా రాత్రి సమయంలో తిరగవద్దని, పశువులను అటవీలో కాకుండా ఇంటి వద్దే కట్టేసుకోవాలని హెచ్చరికలు జారీ చేసినట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. అలాగే పెద్దపులికి సంబందించిన ఏ సమాచారం తెలిసిన ఫారెస్ట్ అధికారులకు వెంటనే సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి రేంజ్ ఆఫీసర్ పద్మారావు, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సురేష్ కుమార్, సెక్షన్ ఆఫీసర్ ముస్తాక్ అలీ, బీట్ ఆఫీసర్స్ సాయిరాం, శ్రావణ్ లతోపాటు రైతులు ఉన్నారు.





